# పెన్ పవర్
## ఉత్తరాంధ్ర
శ్రీకాకుళం । మన్యం । విజయనగరం । విశాఖపట్నం । అనకాపల్లి । అల్లూరి జిల్లా


## మహిళల భద్రత కోసం 'శక్తి టీమ్స్' విజయనగరం జిల్లా ఎస్పీ





**క్రైమ్ బ్యూరో, పెన్ పవర్, విజయనగరం, ఆగస్టు 31 :** జిల్లాలో మహిళలపై దాడులు, ఆకతాయిల వేధింపులను అరికట్టేందుకు ప్రత్యేకంగా 'శక్తి టీమ్స్' ఏర్పాటు చేసినట్లు విజయనగరం జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఏర్పాటు చేసిన ఈ బృందాలు కళాశాలలు, ముఖ్య కూడళ్ళలో మఫ్టీలో విధు లు నిర్వర్తించి మహిళలను వేధించే వారిని గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకుంటున్నా యని ఆయన వెల్లడించారు.విజయనగరం, బొబ్బిలి, రాజాం పట్టణాలలో ఆరుగురు పోలీసులతో ఐదు బృందాలు, మొత్తం 30మం దితో శక్తి టీమ్స్ పనిచేస్తున్నాయని ఎస్పీ తెలిపారు. ప్రతి బృందానికి ఒక ఎస్ఐ నాయక త్వం వహిస్తున్నారని, శక్తి ఎస్.ఓ.ఎస్. కాల్స్ అందిన వెంటనే బృందాలు సంఘటనాస్థలానికి చేరుకొని సమస్యలను చట్టబద్ధంగా పరిష్కరి స్తున్నాయని చెప్పారు.ప్రజల్లో శక్తి మొబైల్ యాప్ పట్ల విస్తృతంగా ప్రచారం చేస్తూ, మహిళల ఫోన్లలో యాప్ నిక్షిప్తం చేసి రిజిస్ట్రేషన్ చేయిస్తున్నామని ఎస్పీ తెలిపారు. ఆపద సమయాల్లో యాప్ ఎలా పనిచేస్తుందో మహిళలకు అవగాహన కల్పిస్తున్నామన్నారు.

ఈ బృందాల పనితీరును అదనపు ఎస్పీ పి.సౌమ్యలత పర్యవేక్షిస్తూ మార్గనిర్దేశం చేస్తున్నారని ఎస్పీ వివరించారు. అదేవిధంగా, స్కూల్స్, కళాశాలల్లో శక్తి వారియర్స్ నియమించడంతోపాటు, యాక్టివ్‌గా ఉన్న విద్యార్థినులను లీడ్ వారియర్స్ గా ఎంపిక చేస్తున్నట్లు తెలిపారు.

విద్యార్థినుల్లో ఆత్మస్థైర్యం పెంపొందించేందుకు సెల్ఫ్ డిఫెన్స్ టెక్నిక్స్ నేర్పిస్తున్నామని, ఇందు కోసం ప్రత్యేకంగా మహిళా ట్రైనర్ను నియమిం చి, పీఈటీల సహకారంతో శిక్షణ ఇస్తున్నామని ఎస్పీ వకుల్ జిందల్ వెల్లడించారు.

## నేడు కలెక్టరేట్లో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక

- పి. జి. ఆర్ ఎస్ కు రాలేనివారు తమ అర్జీలను ఆన్ లైన్ ద్వారా నమోదు చేసుకోవచ్చు
- జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్



**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, అనకాపల్లి, ఆగష్టు 31 :** ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికను (పి జి ఆర్ ఎస్ ) నేడు సోమవారం ఉదయం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ ఆదివారం ఒక ప్రక టన లొ తెలిపారు. ఈ కార్యక్రమాన్ని కలెక్టరేట్ తో పాటు జిల్లాలో అన్ని మండల, మునిసిపల్, డివిజనల్ కార్యాలయాల్లో నూ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక నిర్వహించనున్నట్లు ఆమె పేర్కొన్నారు. ఎవరైనా ప్రజా ఫిర్యాదుల పరి ష్కార వేదిక (పి జి ఆర్ ఎస్ ) కు అనివార్య కారణాలు వలన రాలేనివారు తమ అర్జీలను ఆన్ లైన్ ద్వారా మీకోసం. ఏపీ. జీవో వి. ఇన్ అనే వెబ్సైట్ ద్వారా నమోదు చేసుకోవడానికి అవకాశం కల్పించినట్లు ఆమె పేర్కొన్నారు. పి జి ఆర్ ఎస్ లొ ఇచ్చిన అర్జీల సమాచారం కోసం అర్జీ దారుల 1 1 0 0 ( ఒకటి ఒకటి సున్నా సున్నా ) కు కాల్ చేసి సమాచారం తెలుసుకోవా లన్నారు కావున అర్జీదారులు ఈ అవకాశన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ ఆ ప్రకటన లో తెలిపారు

## అంగరంగ వైభముగా స్వామివారి నిత్య కల్యాణం





**సింహాచలం, పెన్ పవర్, ఆగస్టు 31 :** ఉత్తరాంధ్ర ఆరాధ్య దైవం ప్రముఖ పుణ్యక్షేత్రముగా విరాజిల్లుతున్న సింహాచలం శ్రీ వరాహలక్ష్మీ నరసింహ స్వామివారి నిత్య కల్యాణం అత్యంత వైభవంగా జరిగింది. ఆర్జిత సేవల్లో భాగంగా అర్చక స్వాములు ఉత్సవమూర్తి గోవిందరాజస్వామిని ఉభయ దేవేరులతో ఓమండపంలో అధిష్టింపజేశారు. నిత్య కళ్యాణములో పాల్గొన్న భక్తుల, గోత్రనామాలతో సంకల్పం చెప్పి, పాంచరాత్రాగమశాస్త్రం విధానంలో విశ్వక్సేనారాధన, పుణ్యాహవచనాలతో కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. కంకణధారణ, నూతన యజ్ఞోపవీత సమర్పణ, జీలకర్ర, బెల్లం, మాంగళ్య ధారణ, తలంబ్రాల ప్రక్రియలను కమనీయంగా జరిపించారు. మంత్రపుష్పం, మంగళాశాసనాల తర్వాత భక్తులకు వేదాశీర్వచనాలు, శేషవస్త్రాలు, స్వామివారి ప్రసాదాలను అందజేశారు. అనంతరముస్వామివారి అంతరాలయ దర్శనం కల్పించారు.

## కీ.శేలు అప్పలనరసింహం విగ్రహానికి నివాళులర్పించిన రాష్ట్ర బిజెపి అధ్యక్షులు

**గోపాలపట్నం, పెన్ పవర్, ఆగస్టు 31 :** విశాఖ పశ్చిమ నియోజకవర్గం, గోపాలపట్నం కార్యాలయం నందు బిజెపి రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గణబాబు నాన్న కీర్తిశేషులు మాజీ ఎంపీ పెతకంశెట్టి అప్పలనరసింహం విగ్రహానికి పూలమాలవేసి, ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఎమ్మెల్యే గణబాబు మాధవ్ కి పుష్పగుచ్ఛామిచ్చి, శాలువా కప్పి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ యువనేత మౌర్య సింహ మరియు కూటమి నేతలు పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీ స్వామివారి స్వర్ణ పుష్పార్చన







**సింహాచలం, పెన్ పవర్, ఆగస్టు 31 :** నమో నరసింహ దేశంలోనే ప్రముఖ పుణ్యక్షేత్రంగా విరాజిల్లుతున్న సింహాచలం శ్రీ వరాహాలక్ష్మీనృసి ంహస్వామివారి దేవస్థానం అందు శ్రీ స్వామివారి స్వర్ణ పుష్పార్చన వైభవంగా జరిగింది. ఆలయ వైదిక సిబ్బంది ఆలయ అధికారులు ఆధ్వర్యంలో శాస్త్రోక్తముగా స్వామివారికి 108 బంగారు పుష్పాలతో అత్యంత వైభవంగా నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. సింహాచల పుణ్య క్షేత్రములో దేవస్థాన వేదపండితుల వేదమంత్రాల, నాదస్వర మంగళ వాయిద్యాలతో శాస్త్రోక్తంగా జరిపారు. అర్చకులు వేకువ జామున స్వామిని సుప్రభాత సేవతో మేల్కొలిపి ప్రాతఃకాల పూజలు సాంప్రదాయ బద్దంగా నిర్వహించారు. శ్రీ దేవి, భూదేవి సమేత శ్రీ గోవిందరాజు స్వామివారిని సర్వాంగ సుందరంగా అలంకరించి ఆలయ కల్యాణ మండపములో వేదికపై అధీష్టింపజేసి వేద మంత్రాలు నాధస్వర మంగళ వాయిద్యాల నడుమ ప్రత్యక్షంగా భక్తులు స్వామివారి ఆర్జిత సేవలలో పాల్గొని తరించారు.

## గణనాథుని పేరిట ఉత్సవాలు.వ్యాపారం జోరందుకున్న వేడుకలు






**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్,విశాఖపట్నం, ఆగస్టు 31:** భాద్రపద మాసం వచ్చిందంటే ప్రతి వీధిలోనూ గణనాథుడి విగ్రహాలు, మండపాలు, ఉత్సవాల సందడి అలవాటే. కానీ ఇన్నేళ్లుగా ఆధ్యాత్మిక త, భక్తి ప్రధానంగా సాగిన గణనాథుని వేడుక లు ఇప్పుడు కొందరి వద్ద వ్యాపార మేళవింపుకు వేదిక అవుతున్నాయి.

### ఉత్సవాల పేరుతో భారీ విగ్రహాలు

నగరంలోని పలుచోట్ల సాంప్రదాయానికి విరుద్ధం గా, అనుమతులు లేకుండా భారీ స్థలాల్లో అ త్యంత ఎత్తైన గణనాథుని విగ్రహాలను ప్రతి ష్టించి "మా మండపమే ప్రత్యేకం" అన్నట్టు పోటీ పడ్డారు. విగ్రహాల ఎత్తు, అలంకారాల వైభవం, మంటపాల అలంకరణల కంటే కూడా, వాటి వెనక నడుస్తున్న డబ్బు ఆటపాటలే ఎక్కువ చర్చనీయాంశంగా మారాయి.

### పార్కింగ్ టికెట్లు – దర్శన టికెట్లు

గణనాథుని పేరుతో భక్తులపై వివిధ రకాలుగా డబ్బు వసూలు చేస్తున్నట్లు ఆరోపణలు ఉన్నా యి. పార్కింగ్ టికెట్లు, ప్రత్యేక దర్శన టికెట్లు, ఉత్సవాల పేరుతో చందాలు ఇలా ప్రతి రూపా యికి గణనాథుని పేరే ఆధారం అవుతోంది. భక్తిని నమ్మకాన్ని సొమ్ము చేసుకోవడమే ప్రధాన లక్ష్యంగా మారిందని స్థానికులు అసహనం వ్యక్తం చేస్తున్నారు.

"మా వెనక పెద్దలు ఉన్నారు" అన్న నిర్వాహకు లు ఇలాంటి అక్రమ వసూళ్లకు వ్యతిరేకంగా అధికారులు ఆదేశాలు జారీ చేసినా, నిర్వాహ కులు మాత్రం రాజకీయ అండదండల పేరుతో ఆదేశాలను బేఖాతరు చేస్తున్నారు. జిల్లా కలెక్ట ర్, పోలీస్ కమిషనర్ సూచనలు పక్కనపెట్టి, నియమ నిబంధనలను ధిక్కరిస్తూ ఉత్సవాలు కొనసాగిస్తున్నారు.

### సాంప్రదాయానికి విరుద్ధంగా..

హిందూ సాంప్రదాయం పేరుతో ఉత్సవాలు నిర్వహిస్తున్నామని చెప్పుకునే నిర్వాహకులు, వాస్తవానికి భక్తి రూపంలో వ్యాపారమే నడుపు తున్నారని విమర్శలు వినిపిస్తున్నాయి. "మేరా భారత్ మహాన్" అంటూ నినదించే వారు, గణ నాథుడి పేరుతో కోట్లకు పడగలేస్తూ సాంప్రదా యాన్ని అవమాన పరుస్తున్నారని భక్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

### భక్తి ఆవరణలో వ్యాపారం

వినాయక చవితి అనగానే ఒకప్పటివరకు ఆధ్యాత్మికత, ఏకత్వం, ఆనందం ప్రధానంగా ఉండేది. అయితే ఇప్పుడు అది కొందరి చేత వ్యాపార వేదికగా మారిపోయిందనే విమర్శలు బలంగా వినిపిస్తున్నాయి. నిజమైన భక్తి కన్నా డబ్బే ప్రధానం అయిందనే వాస్తవం గణనాథుడి ఉత్సవాల పావిత్ర్యాన్ని ప్రశ్నార్థకంగా మార్చేస్తోంద



## డాక్టర్ వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి 16వ వర్ధంతి నివాళి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలి



**గూడెం కొత్తవీధి,పెన్ పవర్ , ఆగస్టు 31:**ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, ప్రజల మనసుల్లో చిరస్థాయిగా నిలిచిన మహానేత డాక్టర్ వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి 16వ వర్ధంతి సందర్భంగా జీకే వీధి మండల కేంద్రంలో ఘనంగా నివాళుల కార్యక్రమం నిర్వహించనున్నారు.ఈ సందర్భంగా డాక్టర్.వైఎస్ఆర్ సేవలను గుర్తు చేసుకుంటూ, ఆయన స్ఫూర్తిని కొనసాగించేందుకు మండల పార్టీ ఆధ్వర్యంలో భారీ స్థాయిలో కార్యక్రమం ఏర్పాటు చేయబడుతోంది.ఈ కార్యక్రమానికి మండలంలోని ఎంపీపీ, జడ్పీటీసీ, వైస్ ఎంపీపీ, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గం అనుబంధ సంఘాల నాయకులు, పార్టీ మండల ఉపాధ్యక్షులు, మండల యూత్ అధ్యక్షులు, మండల ప్రధాన కార్యదర్శులు, కార్యవర్గ సభ్యులు, అన్ని పంచాయతీల వైసీపీ అధ్యక్షులు, అనుబంధ విభాగాల అధ్యక్షులు, వార్డ్ మెంబర్లు, పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీ సంఖ్యలో హాజరై ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని వైసీపీ మండల అధ్యక్షుడు కంకిపాటి గిరి ప్రసాద్ కోరుతున్నారు. మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ రాజశేఖర్ రెడ్డి వర్ధంతిలో నివాళి అర్పించేందుకు వైసిపి శ్రేణులందరూ హాజరుకావాలని ఎంపీపీ బోయిన కుమారి, జడ్పిటిసి శివ రత్నం,వైస్ ఎంపీపీ దేవుడు, నాయకులు వంతల అరుణ్ కుమార్, బాబి, తదితరులు కోరారు.ద

## ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లు సమీక్షించిన అధికారులు

**జిల్లా జాయింట్ కలెక్టర్ మరియు పోలీస్ కమిషనర్**





**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, విశాఖపట్టం, ఆగస్టు 31:** రాష్ట్ర ముఖ్యమంత్రి సెప్టెంబర్ 2 వ తేదీ (మంగళవారం) జిల్లాలో పర్యటించనున్న నేపథ్యంలో ఆదివారం సాయంత్రం పర్యటన ఏర్పాట్లను పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చీ, జాయింట్ కలెక్టర్ కె. మయూర్ అశోక్ కలసి పరిశీలించారు. ముందుగా కోస్టల్ బ్యాటరీ వద్ద గల హెలిపాడ్ ను పరిశీలించి అక్కడ చేపట్టవల సిన చర్యలను గురించి చర్చించారు. అనంత రం హొటల్ నోవోటల్ నందు మంగళవారం జరగబోయే ఈస్ట్ కోస్ట్ మారీ టైం అండ్ లాజిస్టిక్ సమ్మిట్ కార్యక్రమంలో ముఖ్యమంత్రి భాగస్వా మ్యం కానున్నందున అక్కడ ఏర్పాట్ల గురించి అధికారులతో చర్చించారు. హెలిప్యాడ్ దగ్గర ముందస్తు చర్యలు చేపట్టాలని, దుమ్ము, ధూళీ రేగకుండా వాటరింగ్ చేయడం, వీఐపీల లిస్టు ను సిద్ధం చేసుకోవడం, .నోవాటెల్ హొటళ్లో మూడు చోట్ల సమావేశాల నిర్వహణ, ముఖ్య మంత్రి గ్రీన్ రూమ్ ఏర్పాటు, సీటింగ్, వీఐపీ ప్రోటోకాల్ తదితర అంశాల గురించి అధికారులతో చర్చించారు.

ఈ కార్యక్రమంలో డిసిపి అజిత, ఆర్డీవో శ్రీలేఖ, జీవీఎంసీ ఏడీసీ రమణమూర్తి, ఈపీడీసీఎల్ ఎస్.ఈ. శ్యాంబాబు, అగ్నిమాపక శాఖ అధికారి రేణుకయ్య, పోలీస్ అధికారులు, ఇతర అధి కారులు పాల్గొన్నారు. ముఖ్యమంత్రి మంగళ వారం మధ్యాహ్నం 2-00 గంటలకు విశాఖ రానున్నారని, పర్యటన కార్యక్రమం ఇంకా ఖరారు కావలసి ఉంది.

## ప్రతిభ క్రీడా మరియు సాంస్కృతిక సంస్థ 25 వార్షికోత్సవ సంబరాలు





గౌరవ డాక్టరేట్ అవార్డు గ్రహీత, మసుంద్రరావు.సంతోష్ కుమార్.తదితరులు పాల్గొన్నారు.

**కంచర్ల యశ్వంత్ బాబు స్మారక ప్రాంగణం కంచర్ల అచ్యుత రావు సారథ్యంలో**

**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్ విశాఖపట్నం ఆగస్టు 31:** ప్రథభావంతుల పట్టాభిషేకం 2025 గాను ప్రతిభ క్రీడా మరియు సాంస్కృతిక సంస్థ 25 వ వార్షికోత్సవాలు విశాఖపట్నం పబ్లిక్ లైబ్రరీలో ఘనంగా నిర్వహించారు. రాష్ట్రం నలుమూలల నుండి వివిధ విభాగాలలో ప్రతిభావంతులైన 31మందికి ప్రతిభా క్రీడా సాంస్కృతిక సంస్థ మరియు ఎస్ఎస్ఎల్ క్రియేషన్స్ అధినేత కంచర్ల అచ్యుతరావు. మరియు ప్రతిభ క్రీడా సాంస్కృతిక సంస్థ ఆధ్వర్యంలో వ్యవస్థాపక కార్యదర్శి అడవి రాజు. ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన కార్యక్రమానికి రాష్ట్రం నలుమూలల నుండి వచ్చిన అవార్డు గ్రహీతలకు దాడి సత్యనారాయణ మాజీ డిప్యూటీ మేయర్ చేతుల మీదుగా అవార్డుల ప్రధాన సన్మాన కార్యక్రమం నిర్వహించారు.ముందుగా కార్యక్రమాన్ని ముఖ్య అతిథులు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.అనంతరం పలువురు వక్తలు మాట్లాడగా హర్షద్వానాల మధ్య అవార్డు గ్రహీతలకు ఘనంగా అవార్డుల ప్రధాస సన్మాన కార్యక్రమాలు నిర్వహించారు.

జవహర్లాల్ నెహ్రూ జాతీయ సేవారత్న అవార్డు సమాజ సేవకులు పెదన పట్టణ ఆర్యవైశ్య సేవా సంఘం అఖిలభారత ఆర్యవైశ్య పరిరక్షణ సమితి డాక్టర్ కొల్లూరు సత్యనారాయణ.

ఏపీజే అబ్దుల్ కలాం జాతీయ సేవ రత్న అవార్డును గుంటూరు కి చెందిన సీనియర్ జర్నలిస్టు మామిడాల శ్రీనివాసరావు.తదితరులకు అందజేశారు.కార్యక్రమంలో బైపల్లి సోమేశ్వరరావు.విజయ రమణి.దుర్గాప్రసాద్. సుబ్రహ్మణ్యం. బిశెట్టి అన్నపూర్ణ.రాయప్ప.శాస్త్రి. జబర్దస్త్ ప్రకాష్. సన్ మూర్తి. భాస్కరరావు.ఉమ్మడి మహేశ్వరరావు.హేమ



## ఒకరి నేత్రదానం,ఇద్దరి జీవితాల్లో వెలుగు!





- ప్రజల్లో నేత్రదానం పై మరింత అవగాహన పెరగాలి
- ప్రాంతీయ నేత్ర వైద్యాలయం సూపరింటెండెంట్ మీనాక్షి

**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్ విశాఖపట్నం, ఆగస్టు 31 :**దేశంలో అనేక మంది నేత్ర సమస్యలతో ఇబ్బం ది పడుతున్నారని, ఒకరు దానం చేసిన నేత్రాలు మరో ఇద్దరు జీవితాల్లో వెలుగులు నింపుతా యని ప్రాంతీయ నేత్ర వైద్యశాల సూపరింటెం డెంట్ డాక్టర్ వి. మీనాక్షి అన్నారు.40వ జాతీ య నేత్రదాన పక్షోత్సవాలు భాగంగా ఆగస్టు 25 నుంచి సెప్టెంబర్ 8 వరకు కంటి దాన పక్షోత్సవా లు జరుగుతున్నాయని తెలిపారు.ఇందులో భాగంగా ఆదివారం ఉదయం ఆర్కే బీచ్ కాళీ మాత ఆలయం నుండి వైఎంసీఏ వరకు నేత్రదా న అవగాహన ర్యాలీ నిర్వహించారు. ర్యాలీని డాక్టర్ వి. మీనాక్షి జెండా ఊపి ప్రారంభించారు.

ఈ సందర్భంగా డాక్టర్ జ్యోతిర్మయి, గాయత్రి మెడికల్ కాలేజీకి చెందిన డాక్టర్ తారకేశ్వర రావు, ఎన్ఆర్ఐ హాస్పిటల్‌కు చెందిన డాక్టర్ ధర్మరాజులతో కలిసి మాట్లాడిన డాక్టర్ మీనాక్షి, "వ్యక్తి మరణం తర్వాత 6 నుంచి 8 గంటలలో పు నేత్రదానం చేయవచ్చని" వివరించారు. ప్రజ ల్లో నేత్రదానంపై అవగాహన పెంచేందుకు విభి న్న కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. ఆర్కే బీచ్‌లో పాదచారులకు నేత్ర దానం అవ శ్యకతపై కరపత్రాలను ఐ డొనేషన్ కౌన్సిలర్లు పంపిణీ చేశారు.

ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ప్రాంతీయ నేత్ర వైద్యశాల సిబ్బంది, ప్రభుత్వ నర్సింగ్ కళాశాల విద్యార్థులు, ఆంధ్ర మెడికల్ కాలేజీ విద్యార్థులు, ఎల్‌వి ప్రసాద్ ఐ హాస్పిటల్, మోహిసిన్ ఐ బ్యాం క్, శంకర్ ఫౌండేషన్ హాస్పిటల్, గీతమ్స్ హాస్పి టల్, ఎన్ఆర్ఐ హాస్పిటల్, విశాఖ ఐ హాస్పిటల్ వైద్యులు, వైద్య విద్యార్థులు, సిబ్బంది సహా సుమారు 700 మంది పాల్గొన్నారు.

## షెడ్యూల్ ఏరియా ను నాన్ షెడ్యూల్డ్ ఏరియాలో విలీనం చేయవద్దు



- సిపిఐ జిల్లా కార్యదర్శి పొట్టిక సత్యనారాయణ. పత్రిక ప్రకటనను ఖండిస్తున్నాం.
- ఆదివాసీ సంక్షేమ పరిషత్ ఆంధ్రప్రదేశ్.

**పాడేరు,పెన్ పవర్,ఆగస్టు 31:** అల్లూరి.. జిల్లా కొయ్యూరు మండలంలో గిరిజనేతరులకు ఇబ్బందిగా ఉందని ఐదువ షెడ్యూల్ ప్రాంతాలను నాన్ షెడ్యూల్డ్ ప్రాంతాల్లో కలపాలని సిపిఐ జిల్లా కార్యదర్శి చేసిన ప్రకటనను తీవ్రంగా ఖండిస్తున్నామని మీడియా ముఖంగ స్పందించిన ఆదివాసీ సంక్షేమ పరిషత్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వంతల. నాగేశ్వరావు

ఈ సందర్భంగా మాట్లాడుతు కొయ్యూరు మండలంలో ఆడాకులు,ఆరు. కొత్తూరు పంచాయతీ, నాతవరం మండలంలో బాలరం,కంటారం పంచాయతీల్లో గిరిజన్నేతరులు అత్యధికంగా నివసిస్తున్నారని వారికి ఇబ్బందులు కలుగుతున్నాయని, ఐదో షెడ్యూల్ ప్రాంతాలైన పైన పేర్కొన్న గిరిజన గ్రామాలను గొలుగొండ, నాతవరం మండలంలో విలీనం చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి పోట్టిగ సత్యనారాయణ చేసిన ప్రకటన అర్థరహితమైనది.

గిరిజనేతరులు ఐదో షెడ్యూల్ ప్రాంతాల్లో అక్రమంగా వలస వచ్చారని ఈ ప్రాంతంలో అమాయక ఆదివాసులను నమ్మించి మోసం చేసి ఆదివాసీ గ్రామంలో స్థిరపడి గిరిజనేతరులు సంఖ్య రోజు రోజు కు పెరుగుతుందాని, తమ గ్రామాలను ఐదో షెడ్యూల్ నుంచి మినహించాలని గిరిజనేతరులు చేస్తున్న కుట్రకు సిపిఐ పార్టీ మద్దతు ఇవ్వడం, బహిరంగ ప్రకటన చేయడం హాస్యాస్పదమైందన్నారు. నాతవరం ప్రాంతంలో అక్రమ మైనింగో దోపిడి తీవ్రంగా మారిందని, వారి వలలో పడి సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి పీ. సత్యనారాయణ ప్రకటన చేయడం రాజ్యాంగ విరుద్ధం. 5 వ షెడ్యూల్డ్ గ్రామాలపై చేసిన ప్రకటన ను సి పీ ఐ పార్టీ వెనకు తీసుకోవాలి.

ఐదో షెడ్యూల్ గ్రామాలను విడగొట్టడం అంత సులువు కాదని, ఇప్పటికే నాన్ షెడ్యూల్డ్ గ్రామాలైన ఆదివాసి గ్రామాలను ఐదో షెడ్యూల్ లో చేర్పించాలని ఆదివాసుల పెద్ద ఎత్తున పోట్లాడుతున్నారు. వారికీ సి. పీ. ఐ మద్దతుగా నిలువ్వాలని అన్నారు. మండలం, జిల్లా విభజన లో ఆదివాసీ లకు అన్యాయం జరిగితే ఉద్యమం తప్పదని ప్రభుత్వానికి హెచ్చరించారు.

ఈ కార్యక్రమం లో ఆదివాసీ సంక్షేమ పరిషత్ సభ్యులు గెమ్మెలి బొంజుబాబు. సోమేల. బాలరాజు. కిల్లో రాజారావు గెమ్మెల కామేశ్వర్రావు తదితరులు పాల్గొన్నారు.

## దామనపల్లి పంచాయతీలో ఘనంగా వినాయక చవితి నిమజ్జన వేడుకలు

**ప్రత్యేక ఆకర్షణగా లడ్డు వేలం- పదివేల రూపాయలకు మహిళల వేలం**

**గూడెం కొత్త వీధి,పెన్ పవర్, ఆగస్టు 31:**అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండలం దామనపల్లి పంచాయతీలో వినాయక చవితి నిమజ్జన మహోత్సవాలు శనివారం నాడు ఘనంగా నిర్వహించారు. పంచాయతీ పరిధిలోని సిగినాపల్లి, సిగనాపల్లి రాంనగర్ కాలనీ, మాడెం మాడెం కాలనీల్లో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహాల నిమజ్జన శోభాయాత్రలు గ్రామ ప్రజల ఉత్సాహంతో సాగాయి.ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా సర్పంచ్ కుందేరి రామకృష్ణ హాజరయ్యారు. ప్రజలతో కలిసి నిమజ్జన శోభాయాత్రలో పాల్గొని పూజలు నిర్వహించారు.ప్రత్యేక ఆకర్షణగా సిగనాపల్లి రాంనగర్ కాలనీలో నిర్వహించిన లడ్డు వేలం పాటలో స్థానిక మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. చివరికి లడ్డూను పదివేల రూపాయలకు మహిళలే వేలం పాడుకున్నారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, "ఇలాంటి ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాలు గ్రామ సమైక్యతకు, శాంతికి ప్రాతినిధ్యం వహిస్తాయి. యువత ఈ రీతిన భాగస్వామ్యం కావడం అభినందనీయం" అన్నారు. గ్రామస్తులు, యువత, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఉత్సవాన్ని విజయవంతం చేశారు.



# భారతదేశం -ఆధునికత - ఎదుర్కొంటున్న సవాళ్ళు”





“ఎస్సెన్స్ గ్రూపు -వైజాగ్”

**సోషల్ యాక్టివిస్ట్ గడియారం భార్గవ్**

**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్ విశాఖపట్నం ఆగస్టు 31** భారతదేశం అంటే ఏమిటి? ఆధునికత అంటే ఏమిటి అనే అంశంపై ఆదివారం విశాఖ పబ్లిక్ లైబ్రరీలో ఎసెన్స్ గ్రూప్ వైజాగ్ ఆధ్వర్యంలో పలు అంశాలపై చర్చించారు. ఈ సమావేశంలో ఓకే ఓకే సోషల్ ఆక్టివిటీస్ గడియారం భార్గవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన వాళ్ళ అంశాలపై మాట్లాడుతూ ముఖ్యంగా భారతదేశమంటే ఏమిటి ఆధునికత అంటే ఏమిటి అని అంశంతో మొదలపెట్టి తాత్వికంగా చాలా లోతైన అంశాలను వివరించారు భారతదేశంలో ఆధునికత అనేదాన్ని ఆధునికపూర్వ సమాజముని ముసలి తల్లి ఒడిలో కూర్చున్న దుర్గాడ పాపగా ఆయన అభివర్ణించారు.

ఉపనిషత్తుల కాలం తర్వాత మళ్ళీ మన దేశంలోకి ఆధునికత బ్రిటీష్ వలసవాదం వలననే ప్రవేశించిందనీ ఐతే ఆ ప్రవేశం రాజకీయార్థిక రంగాల్లోకి విస్తరించినాకానీ మన దేశీయుల ఆలోచనల్లోకి అభిరుచుల్లోకి రాకపోవడంతో స్వేచ్ఛా సమానత్వం హేతుబద్ధత లౌకికత అనే ఆధునిక విలువలు మన దేశంలోకి ఇంకిపోలేదనీ అన్నారు. ఒకనాటి కాలపు ఏ ఆధునిక ఏ హేతుబద్ధ ఆలోచనల వలన ఉపనిషత్తులు జ్ఞాన ధార పొంగిందో దానిని మర్చిపోయి భారతీయుని అస్తిత్వమే ఆధునిక ఆత్మ అనే విషయాన్ని మర్చిపోయి ఆధునికత ఏదో వలసవాదం వలననో మరో దేశ టెక్నాలజీ ప్రభావం వలన నో వచ్చిందని వాదించే వాదనకు ఎలాంటి భూమిక లేదని ఇది మోసపూరితమైన రాజకీయ వాదననే తప్ప మరోటికాదని ఆయన అన్నారు.

ఆచార్య నాగార్జున యూనివర్సిటీ రాజనీతి శాస్త్ర ఆచార్యులు డాక్టర్ అంజి రెడ్డి మాట్లాడుతూ ఆధునిక విషయంలో భారతదేశం ముందు చాలా గంభీరమైన ప్రశ్నలు ఉన్నాయని అవి పౌర సమాజంలో చర్చకు రావాల్సిన అవసరం ఉందని అన్నారు. విశాఖ వర్మ. మాట్లాడుతు ఇటువంటి చర్చలు మరిన్ని జరగవలసిన అవసరాన్ని గుర్తుచేశారు. సావిత్రి రమణారావు గారు మాట్లాడుతు ఈనాటికి సైంటిఫిక్ టెంపరామెంట్ మన దేశీయులలో రాకపోవడం మనం ఆధునిక పూర్వ సమాజంలో ఉండిపోయామనడానికి తార్కాణం అన్నారు.

ఎస్సెన్స్ వైజాగ్ గ్రూప్ నిర్వాహకులైన దేవి మాట్లాడుతూ ఆధునికత మన గాడ్జెట్ లలోనే ఇరుక్కుపోయిందని మన ఆలోచనలో ఆచరణలోకి దానిని తీసుకువచ్చే బాధ్యత మన యువత మీదనే ఉందని గుర్తుచేశారు. ఎస్సెన్స్ గ్రూప్ నిర్వాహకులు డాక్టర్ విరించి మాట్లాడుతూ ఇకపై ఎస్సెన్స్ ఇటువంటి చర్చలను మేధావుల మధ్యన కొనసాగేందుకు కృషి చేయబోతోందని వివరించారు.

# జిమ్మిక్కు ముఖ హాజరుపై విచారణ పేరుతో కాలయాపన సరికాదు.



ఉద్యోగాల పేరిట నిరుద్యోగులను మోసం చేస్తున్న,1962 వెటర్నరీ భవ్య సంస్థలో పనిచేస్తున్న %ూజు% కిలారి రాజేష్ %ు=% రవితేజలపై చర్యలేవి.

ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం లక్ష్మణరావు డిమాండ్.

**పాడేరు,పెన్ పవర్,ఆగస్టు 31:** పెదబయలు, చింతపల్లి, జిమాడుగుల (బంధ వీధి) పశుసంవర్ధక శాఖ అధికారులు విధులకు హాజరుకాకుండా మొబైల్ వీడియోస్ తో వినూత్న పద్ధతిలో ముఖ హాజరు విషయంపై అధికారులు దృష్టికి వెళ్లిన సంగతి విధితమే కానీ వాటిపై నేటి వరకు విచారణ పేరుతో కాలయాపన చేయడం సరైనది కాదని, ఇంత జరిగినా కూడా కనీస చర్యలు ఆంతర్యం ఏమిటని వారు ప్రశ్నించారు.

అదేవిధంగా 1962 వెటర్నరీ భవ్య సంస్థలో పనిచేస్తున్న %ూజు% కిలారి రాజేష్, %ు=% రవితేజ అమేక నిరుద్యోగులను మోసం చేస్తూ ఉద్యోగాలు ఇప్పిస్తామని వేలాది రూపాయలు వసూలు చేస్తూ, డబ్బుకు ఆశపడి 1962 వెటర్నరీ భవ్య సంస్థలో పనిచేస్తున్న వారికి ఏ కారణం లేకుండా డ్యూటీ నుండి మానిపించి డబ్బులు ఎవరు ఎక్కువ ఇస్తే వారికి ఉద్యోగాలు ఇప్పిస్తున్న రాజేష్ రవితేజలపై ఆ సంస్థ యజమాన్యం చర్యలు నేటి వరకు తీసుకోవటం లేదని ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం లక్ష్మణరావు ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.

# ఐటీ , విద్యాశాఖ మంత్రి లోకేష్ దృష్టికి వార్డుల విలీనం సమస్య



**గాజువాక: పెన్ పవర్, ఆగస్టు 31**:ఐటీ మరియు విద్యాశాఖ మంత్రి వర్యులు నారా లోకేష్ బాబు ని 85వ వార్డు తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు కర్రి దశేంద్ర కలిసి ప్రజలకు ప్రజాప్రతినిధులకు తెలియకుండా గాజువాక నియోజకవర్గం లో ఉన్న వార్డులను పెందుర్తి నియోజకవర్గం జోన్ లో ఇటీవలే జీవీఎంసీ అధికారులు వార్డుల గురించి విడుదల చేసినటువంటి గెజిట్ నోటు గురించి వివరించి , ఒకవేళ పరిపాలన సౌలభ్యం కోసం జోను కొత్తగా ఏర్పాటు చేయడం జరిగితే ఆగనంపూడి కేంద్రంగా గాజువాక నియోజకవర్గంలో వార్డులను కొనసాగించాలని వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా లోకేష్ బాబు మాట్లాడుతూ వెంటనే ఈ సమస్యను దగ్గరుండి పరిష్కరించాలని గాజువాక శాసనసభ్యుడు పల్లా శ్రీనివాసరావు కి చెప్పడం జరిగింది.

## 36వ వార్డులో అన్నదానానికి వాసుపల్లి రూ.5000 విరాళం



**విశాఖ దక్షిణం, పెన్ పవర్, ఆగస్టు 31** :జీవీఎంసీ 36వ వార్డు రంగిరీజు వీధిలో ఆర్ఆర్ బాయ్స్ ఆధ్వర్యంలో జరగనున్న అన్నదానానికి మాజీ ఎమ్మెల్యే, దక్షణ వైఎస్ఆర్సిపి సమన్వ యకర్త వాసుపల్లి గణేష్ కుమార్ రూ. 5000 రూపాయలు విరాళం అందజేశారు. ఆశీలమెట్ట కార్యాలయంలో నిర్వాహకులకు సొంత నిధు లతో తన వంతు సాయం అందజేశారు. ఈ సందర్భంగా వాసుపల్లి మాట్లాడుతూ దక్షిణ నియోజకవర్గంలో వినాయక ఉత్సవాలు అంబ రాన్నంటాయన్నారు. వినాయక ఉత్సవాల నవ రాత్రులు జరుగుతున్న అన్నదాన కార్యక్రమాల్లో తాను కూడా భాగస్వామ్యం అవ్వడం ఆనందం గా ఉందన్నారు. దక్షిణ నియోజకవర్గ ప్రజలకు శ్రీ విఘ్నేశ్వరుడి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలోస్టేట్ సంస్కృత విభాగం సెక్రెటరీ సాగర్, సౌత్ వేవ్స్ వింగ్ ప్రెసిడెంట్ కాకి పద్మ,36వ వార్డ్ ప్రెసిడెంట్ మహమ్మద్ షకిల్, జిల్లా బీసీ సెల్ ప్రెసిడెంట్ సనపల రవీంద్ర భారత్,సౌత్ మహిళా ప్రెసిడెంట్ వాసుపల్లి బంగారమ్మ తదితరులు పాల్గొన్నారు

# 87వ వార్డ్ లో వినాయకుని మండపాల వద్ద భారీ అన్నసమారాధన





**గాజువాక: పెన్ పవర్, ఆగస్టు 31**:మహావిశాఖ నగరపాలక సంస్థ 87వ వార్డ్ పరిధిలో వినాయకచవితి సంబరాల్లో భాగంగా ఏర్పాటుచేసిన మండపాలు వద్ద అన్నసమారాధన కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టిడిపి రాష్ట్ర కార్యదర్శి స్థానిక వార్డ్ కార్పొరేటర్ బొండా జగన్నాథం పాల్గొన్నారు. ముందుగా స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన అన్న సమారాధన కార్యక్రమంలో పాల్గొని భక్తులకు ప్రసాదం పంచారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ ప్రజల్లో ఆధ్యాత్మిక భావం పెరిగిందని, భక్తిశ్రద్ధలతో చేస్తున్న మంచి కార్యక్రమంలో నన్ని భాగస్వామి చేసిన వారందరికీ ధన్యవాదములు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సతీమణ బోండా లక్ష్మి. విశ్వేశ్వరరావు. పరమానందం. పరమేశ్వరరావు. సన్యాసిరావు. రామకృష్ణ. ఏనుగుల నాగేశ్వరరావు. కర్రీ శ్రీనివాస్. దీప కుమారి. తదితరులు పాల్గొన్నారు.

### నేడు తానం లో పెన్షన్ పంపిణీ

## కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే పంచకర్ల



**పరవాడ(పెన్ పవర్) ,ఆగస్టు 31,** మండలంలోని తానం గ్రామంలో సోమవారం ఉదయం 9 గంటలకి పెన్షన్ పంపిణీ కార్యక్రమం సందర్భంగా. పెందుర్తి శాసనసభ్యులు పంచకర్ల రమేష్ బాబు రానున్నారని మండల జనసేన పార్టీ ఉపాధ్యక్షుడు వర్రీ పరదేశినాయుడు తెలిపారు. ఈ పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో మండలంలో ఉన్న జనసేన నాయకులు ,కార్యకర్తలు, జనసైనికులు వీర మహిళలు ప్రజలు అందరూ పాల్గొవాలని పరదేశినాయుడు కోరారు.

# వయోజన విద్య సూపర్ వేజర్ల కోసం దరఖాస్తులు స్వీకరణ

విశాఖపట్నం జిల్లా జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్

**పాడేరు,పెన్ పవర్,ఆగస్టు 31:**విశాఖపట్నం ఉమ్మడి జిల్లా పరిధిలో భాగంగా వయోజన విద్య జిల్లా ఎంపిక కమిటీపాఠశాల విద్యా శాఖలో %ూ+ు%లు/%ూజు%లు/%+తీ.××% భాషా పండితులుగా పనిచేస్తున్న అర్హులైన ఉపాధ్యాయుల నుండి 45 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్నవారి నుండి దరఖాస్తులను ఆహ్వానిస్తోంది.

ఫారిన్ సర్వీస్ నిబంధనలు మరియు షరతుల కింద డిప్యుటేషన్పై ఒక సంవత్సరం పాటు జిల్లాలో ఖాళీగా ఉన్న సూపర్వైజర్ పోస్టుల కోసం దరఖాస్తులను విశాఖపట్నం జిల్లా వయోజన విద్య సంచాలకులు కార్యాలయంలో సెప్టెంబర్ 5వ తేదీ లోగా దరఖాస్థులు సమర్పించాలి. సెప్టెంబర్ 9 జాయింట్ కలెక్టర్ విశాఖపట్నం వారి ఆధ్వర్యంలో ఇంటర్వ్యూ లు జరుపబడును.

మరిన్ని వివరాల కోసం ఉపసంచాలకులు కార్యాలయాన్ని సందర్శించండి, %ూ+ు%లు/%ూజు%లు/ %+తీ.××% భాషా పండితులుగా పనిచేస్తున్న అర్హత కలిగిన ఉపాధ్యాయులతో పాటు (45 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్నవారు) కింది ప్రాధాన్యత ఉన్న అభ్యర్థులకు ప్రాధాన్యత ఇవ్వబడుతుంది.

(1) %ూ+ు%ల కేడర్ లోని సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడుతుంది (%ఱ%) ఉన్నత అర్హతలు కలిగినవారు (%ఱఱ%) కనీసం 10 సంవత్సరాల సర్వీస్ ఉన్నవారు. (%ఱఱ%) 45 సంవత్సరాలు మించనివారు,

(2) %ూ+ు%లు, %వీ=ా%లుగా పనిచేసినవారు మరియు %ూ=+%లు / %ణ=+%ల సభ్యులకు ప్రాధాన్యత ఇవ్వబడుతుంది.

(3) నెలలో 20 రోజులు పర్యటించడం ద్వారా రాత్రి మరియు పగటిపూట 8 నుండి 4 మండలాలకు విస్తృతంగా ప్రయాణించడానికి ఇష్టపడే వారికి ప్రాధాన్యత ఇవ్వబడుతుంది %ఖీ.ు.ూ%. నియమాల ప్రకారం %ఖీ.ు.ూ%. ఇవ్వబడుతుంది.

(4) రాష్ట్ర /జిల్లా/మండల స్థాయి అధికారులు జారీ చేసిన ధృవీకరించబడిన ఆధారాలను సమర్పించడం ద్వారా మాస్ కమ్యూనికేషన్/ సాంస్కృతిక కార్యకలాపాలు / కళాజాతాలలో నైపుణ్యాలు కలిగిన %+%లకు ప్రాధాన్యత ఇవ్వబడుతుంది.

(5) గ్రాడ్యుయేషన్ (డిగ్రీ)

(6) పోస్ట్ గ్రాడ్యుయేషన్

(7) డి.ఎడ్/బి.ఎడ్,

(8) ఎం ఎడ్,

(9) వయోజన విద్యలో డిగ్రీ/పీజి(10) ఎంఎల్ /ఎంఆర్పి/ ఎస్ఆర్/ డిఆర్ జిగా ఏదైనా అనుభవం ఉంటే (11) సర్వీస్ వెయిటేజీ సంవత్సరానికి ఏ1 మార్కు.

కార్యాలయ చిరునామా
ఉపసంచాలకులు,
వయోజన విద్య కార్యాలయం
ఫ్లాట్ నెం, %దీ2, = ు దీ% క్వార్టర్స్
రాజేంద్ర నగర్, సీతమ్మపేట
విశాఖపట్నం 530016
సెల్ నెంబర్ : 8247012136.

## పవన్ కళ్యాణ్ జన్మదినాన్ని పురస్కరించుకొని చింతపల్లిలో రక్తదాన శిబిరం

జనసేన కార్యకర్తలు, అభిమానుల ఆధ్వర్యంలో మానవతా కార్యక్రమం






**స్టాఫ్ రిపోర్టర్,చింతపల్లి/గూడెం కొత్తవీధి,పెన్ పవర్,ఆగస్టు 31:**ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధ్యక్షులు కొణిదల పవన్ కళ్యాణ్ జన్మదినాన్ని పురస్కరించుకొని చింతపల్లి మండల జనసేన పార్టీ కార్యకర్తలు మరియు అభిమానుల ఆధ్వర్యంలో ఓ వినూత్న మానవతా కార్యక్రమం రక్తదాన శిబిరం నిర్వహించనున్నారు అని జనసేన పార్టీ నాయకులు సుర్ల వీరేంద్ర కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. సెప్టెంబర్ 2, 2025 (మంగళవారం) ఉదయం 9:00 గంటలకు చింతపల్లి ఆర్ అండ్ బి కార్యాలయం వద్ద, “ఫస్ట్ బ్లడ్ బ్యాంకు” సహకారంతో రక్తదాన శిబిరం ఏర్పాటుచేయబోతున్నారు.ఈ రక్తదాన శిబిరంలో రక్తదానం చేసే ప్రతి దాతకు ఒక సంవత్సరానికి ?2 లక్షల విలువైన లైఫ్ ఇన్సూరెన్స్ సౌకర్యం ఉచితంగా కల్పించబడుతుంది.ఈ సందర్భంగా వీరేంద్ర కుమార్ మాట్లాడుతూ, “పవన్ కళ్యాణ్ ప్రజల కోసం చేస్తున్న సేవలను గుర్తుచేసుకుంటూ, మేము కూడా సమాజానికి కొంత సేవ చేయాలనే సంకల్పంతో ఈ రక్తదాన శిబిరాన్ని నిర్వహిస్తున్నాం” అని తెలిపారు.సమస్త అభిమానులు, ప్రజలు ఈ కార్యక్రమానికి హాజరై రక్తదానం చేసి పుణ్య కార్యంలో భాగస్వాములవ్వాలని కోరుతున్నారు.

# అంకితభావంతో పనిచేస్తే పదవులు వాటి అంతట అవే వస్తాయి



**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, ఆగస్టు 31:** అంకిత భావంతో సేవాప్రవణతో పని చేస్తే పదవులు వాటి అంతట అవే వస్తాయని మరోసారి నిరూపితమైందని తెలుగుదేశం పార్టీ మండల అధికార ప్రతినిధి మొట్టడం రామకృష్ణ అన్నారు. అందుకు ఉదాహరణగా దేవరపల్లి పంచాయతీకి చెందిన మొట్టడం నూకరాజుకు మండల ప్రాథమిక వ్యవసాయ పరిమితి( పిఏసిఎస్) చైర్మన్గా నియమితులయ్యారని తెలిపారు. నూకరాజు గతంలో మండల ఉపాధ్యక్షుడిగా పనిచేశారు. దేవరపల్లి ఎంపీటీసీ అభ్యర్థిగా ఆయన తన సొంత అన్నపై పోటీ చేసి టిడిపి పార్టీ పై తన అభిమానాన్ని చాటారు. నూకరాజు పార్టీ పట్ల చూపించిన స్థిరమైన అంకిత భావాన్ని గుర్తించిన పార్టీ అధిష్టానం ఆయనను చైర్మన్గా ఎంపిక చేయటం శుభ పరిణామంగా భావించబడుతుంది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న రోజుల్లో సహకార బ్యాంకును ప్రగతి పథంలో నడిపి మండలంలోని రైతులకు పూర్తిస్థాయిలో సహాయ సహకారాలు అందించేందుకు కృషి చేస్తాను అని నూకరాజు తెలిపారు.నూకరాజును పిఎస్ సి హెచ్ చైర్మన్ గా నియమించటంతో పలువురు కూటమి నేతలు ఆయనను అభినందిస్తున్నారు.

# రోడ్డు ప్రమాదాల నివారణకు "స్టాప్ %డ% ఫేస్ వాష్" కార్యక్రమం

● విస్తృతంగా అమలు చేస్తున్న అనకాపల్లి జిల్లా పోలీసులు





**అనకాపల్లి, పెన్ పవర్, ఆగస్టు 31 :** జిల్లాలో రోడ్డు ప్రమాదాలను తగ్గించి ప్రజల ప్రాణ రక్షణ, భద్రతను కాపాడే లక్ష్యంతో రాష్ట్ర డీజీపీ ఆదేశాల మేరకు, జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా పర్యవేక్షణలో అనకాపల్లి జిల్లా పోలీసుశాఖ "స్టాప్ %డ% ఫేస్ వాష్" కార్యక్రమాన్ని విస్తృతంగా అమలు చేస్తోంది. రాత్రి వేళల్లో నిద్రలేమి కారణంగా జరిగే ప్రమాదాలను నివారించేందుకు, జిల్లా జాతీయ రహదారులపై ఉన్న 9 హైవే మొబైల్ టీమ్‌లు ప్రత్యేక తనిఖీలు చేపడుతున్నారు. అర్ధరాత్రి దాటిన తర్వాత లారీలు, బస్సులు, వ్యాన్లు, కార్లు నడిపే డ్రైవర్లకు నీళ్లతో ముఖం కడగించి, అప్రమత్తంగా డ్రైవింగ్ చేయాలని సూచిస్తున్నారు. అలాగే, వాహనం నడిపేటప్పుడు తమ కుటుంబ సభ్యుల భద్రత గురించి ఆలోచించి జాగ్రత్తలు తీసుకోవాలని డ్రైవర్లకు పోలీసు అధికారులు సలహా ఇస్తున్నారు. ఇక, ప్రమాదాలు ఎక్కువగా చోటుచేసుకునే బ్లాక్ స్పాట్స్ వద్ద హెచ్చరిక బోర్డులు, రేడియం స్టిక్కర్లు, లైటింగ్, ఇసుక డ్రమ్ములు ఏర్పాటు చేసి, విజిబుల్ పోలీసింగ్ ద్వారా రోడ్డు వినియోగదారులను అప్రమత్తం చేస్తున్నారు. ఈ చర్యల వల్ల ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని జిల్లా ఎస్పీ తెలిపారు. ఎస్పీ ఆదేశాల మేరకు, పోలీస్ కంట్రోల్ రూమ్ ఇన్స్పెక్టర్ ఎస్.రమేష్ ఆధ్వర్యంలో హైవే మొబైల్స్ ప్రతిరోజూ పర్యవేక్షణ, తనిఖీలు నిర్వహిస్తూ, రోడ్డు భద్రతను మరింత బలోపేతం చేస్తున్నారు.

# మెగా బ్లడ్ బ్యాంక్ కార్యక్రమంలో పాల్గొన్న పశ్చిమ ఎమ్మెల్యే గణబాబు





**గోపాలపట్నం, పెన్ పవర్, ఆగస్టు 31 :** జీవీఎంసీ 92వ వార్డు, ఆర్ఆర్ వెంకటాపురంలో మన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జన్మదిన సందర్భంగా జనసేన నాయకుడు గొన్నబతుల అప్పలరాజు ఆధ్వర్యంలో మెగా బ్లడ్ బ్యాంక్ కార్యక్రమం ఏర్పాటు చేయడమైనది. ఈ కార్యక్రమంలో మన ప్రియతమ నాయకులు ప్రభుత్వ విప్, పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే గణబాబు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ బ్లడ్ బ్యాంక్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి నాయకులు పాల్గొన్నారు.

# బిజెపి నేత నల్లా పవన్ కి ఘన సన్మానం

**అమలాపురం .పెన్ పవర్ ఆగస్టు 31 :**బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి గా నియమితులైన నల్లా పవన్ కుమార్ ను ఆయన స్వగృహం నందు ఘన సన్మానం జరిగింది. ఈ కార్యక్రమం ఆదివారం ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు బోనం సత్తిబాబు, సలహాదారులు కంచిపల్లి అబ్బులు, ప్రధాన కార్యదర్శి కొమ్మూరి ప్రసాద్,గోల్డ్ మార్కెట్ అసోసియేషన్ అధ్యక్షులు మేడిచర్ల త్రిమూర్తులు, ఛాంబర్ ఉపాధ్యక్షులు దొమ్మేటి సాయిబాబు,చింతలపూడి సత్తిబాబు,ఆదినారాయణ రెడ్డి తదితరులు కలిసి శాలువాతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.

# శ్రీ సిద్ధి వినాయక మహోత్సవములో పాల్గొన్న బెహరా భాస్కరరావు





**గోపాలపట్నం, పెన్ పవర్, ఆగస్టు 31 :** శ్రీ సిద్ధి వినాయక మహోత్సవములు సందర్భంగా 91, 92వ వార్డులు పాత గోపాలపట్నం, వుడా కాలనీలలో జనసేన పార్టీ నాయకులు బెహరా భాస్కరరావు చేతుల మీదుగా అన్న సమారాధన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పి.ఎన్.రాజు, ఉండ్రాళ్ల ప్రకాష్, బురెడ్డి గోపి, శివ దీపక్, భరత్, భాస్కర్, తేజ, పక్కి శ్రీను, రాజా, మణికంఠ, నరేంద్ర జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# అన్న సంతర్పణ కార్యక్రమంలో పాల్గొన్న పశ్చిమ ఎమ్మెల్యే గణబాబు





**గోపాలపట్నం, పెన్ పవర్, ఆగస్టు 31 :** జీవీఎంసీ 92వ వార్డ్, గోపాలపట్నంలో వుడాకాలనీ జరుగుతున్న వినాయకచవితి ఉత్సవాలలో ప్రభుత్వ విప్, పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గణబాబు పాల్గొన్నారు. ప్రత్యేక పూజ కార్యక్రమం మరియు అన్న సంతర్పణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు నారిపిన్ని సత్తిరాజు, కాలనీవాసులు మజ్జురి శ్రీనివాసరావు, కృష్ణరావు, స్వామిబాబు, ఎస్.రమణ, ప్రకాశరావు, గుప్త, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# పలు వినాయక మండపాలు సందర్శించిన మాజీ ఎమ్మెల్యే ఆదిప్ రాజ్





**పెందుర్తి, పెన్ పవర్, ఆగస్టు 31 :** జీవీఎంసీ 97వ వార్డులో పలు వినాయక మండపాలు పెందుర్తి మాజీ శాసనసభ్యులు అన్నంరెడ్డి అదీప్ రాజ్ సందర్శించి, దర్శించుకున్నారు. ఆదివారం శ్రమశక్తినగర్ యూత్ ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక చవితి ఉత్సవాల్లో పాల్గొని, స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. అనంతరం టీచర్స్ లేఔట్ అసోసియేషన్ వారు ఏర్పాటు చేసిన అన్నసంతర్పణ కార్యక్రమంను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో 97వ వార్డు అధ్యక్షులు మెంతి మహేష్, శ్రమశక్తి నగర్ అసోసియేషన్ సభ్యులు రమణమూర్తి, సందీప్, దయానంద్, మదన్, ఎల్లాజీ, టీచర్స్ లేఔట్ అసోసియేషన్ సభ్యులు వాడపల్లి మహేష్ బాబు, అప్పారావు, మల్లువలస సన్నీ, రాంబాబు, అల్లు ఈశ్వరరావు తదితరులు ఉన్నారు.

# ఘనంగా ప్రారంభమైన గణేష్ నిమజ్జనోత్సవాలు.

**ఏలేశ్వరం, పెన్ పవర్, ఆగస్టు 31:** మండలంలో పలు ప్రాంతాల్లో వినాయక నవరాత్రుల సందర్భంగా భారీ విగ్రహాలు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సంవత్సరం ఐదవ రోజునే పూజలు అందుకున్న గణనాథుల నిమజ్జనోత్సవాలు ఆదివారం భక్తులు ఘనంగా నిర్వహించారు. ఈ సంవత్సరం భాద్రపద మాసం శుక్లపక్షంలో శుద్ధ చవితినాడు వినాయక ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. ప్రతి ఏటా 11 రోజులు దాటిన తర్వాత బేసి సంఖ్యలో రోజుల్లో గణేష్ నిమజ్జనాలు భక్తులు చేపడుతూ ఉంటారు. ఈ సంవత్సరం 10వ రోజున గ్రహణం ఉండటంతో తొమ్మిది రోజులకే గణేష్ ఉత్సవాలను భక్తులు ముగించాల్సిన పరిస్థితి వచ్చింది. ఈ నేపథ్యంలో ఏలేశ్వరంలో వినాయక నిమజ్జనానికి అనుకూల ప్రాంతాలైన ఏలేరు ప్రధాన కాలువ, ఏలేరు ఎడమ కాలువ, తిమ్మరాజు చెరువు లలో ఆదివారం ఘనంగా భక్తులు గణపతి నిమజ్జనోత్సవాలు నిర్వహించారు. మూడవరోజు, ఐదవ రోజు, తొమ్మిదవ రోజు జరిగే నిమజ్జనాల్లో మూడవరజు శుక్రవారం కావడంతో ఐదవ రోజు గణేష్ నిమజ్జనాలను చేస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఏలేశ్వరం దిబ్బల పాలెం, చైతన్య నగర్ కాలనీ, లారీ యూనియన్ ఆఫీస్ వద్ద పలు విగ్రహాలు నిమజ్జోత్సవానికి ర్యాలీ నిర్వహించగా, లింగంపర్తి, సిరాయవరం, రమణయ్యపేట తదితర గ్రామాల నుండి భక్తులు భారీ ర్యాలీలలో పాల్గొని ఉత్సాహంగా గణేష్ నిమజ్జోత్సవాల్లో పాల్గొన్నారు. అయితే తిమ్మరాజు చెరువు వద్ద ప్రశాంతంగా గణేష్ నిమజ్జోత్సవాలు జరిగాయి. ఏలేశ్వరం అప్పన్నపాలెంను కలిపే బ్రిడ్జి వద్ద ప్రతి ఏటా విశేషంగా భారీ సంఖ్యలో గణపతి విగ్రహాలు వస్తుంటాయి. అయితే గత 5 సంవత్సరాల క్రితం కృంగిన వారధి వద్ద నీటి ప్రవాహానికి ఇసుక కొట్టుకుపోయి పెద్ద పెద్ద గోతులు ఏర్పడి ఆ ప్రాంతం ప్రమాదాలకు నెలవుగా మారింది. దీంతో అప్పటినుండి నగర పంచాయతీ అధికారులు, రెవిన్యూ, పోలీస్ శాఖ పర్యవేక్షణలో కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్ల మధ్య గణేష్ నిమజ్జనాల సమయంలో ఏ విధమైన ప్రమాదం సంభవించకుండా గట్టి చర్యలు చేపట్టేవారు. కానీ ఈ సంవత్సరం ఆదివారం నిర్వహించిన గణేష్ నిమజ్జనాల్లో భద్రతా ఏర్పాట్లలో పోలీస్ శాఖ మాత్రమే పాల్గొంది. మిగతా నగర పంచాయతీ, ఇరిగేషన్, విద్యుత్ శాఖ, రెవెన్యూ శాఖలు, ఫిషరీస్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో నిర్వహించే గజఈతగాళ్ల ఏర్పాట్లు వంటివి అధికారులు ఏమీ చేయలేదు. ఇకనైనా తొమ్మిదవ రోజున భక్తులు గణనాథుల నిమజ్జనోత్సవాలు నిర్వహించే రేవుల్లో ప్రమాదాలు సంభవి



# విశాఖ జిల్లా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సర్వసభ్య సమావేశం

## స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ వ్యతిరేకంగా ఉద్యమ కార్యాచరణకు నిర్ణయం



**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్ విశాఖపట్నం, ఆగస్టు 31:**
విశాఖ జిల్లా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జిల్లా పార్టీ సర్వసభ్య సమావేశం ఆదివారం మద్దిలపాలెంలో జరిగింది. జిల్లా పార్టీ అధ్యక్షుడు కె.కె.రాజు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి మాజీ మంత్రి, శాసన మండలి ప్రతిపక్షనేత బొత్స సత్యనారాయణ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఉత్తరాంధ్ర గౌరవానికి ప్రతీకగా నిలిచిన విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణకు కూటమి ప్రభుత్వం చేస్తున్న యత్నాలను పార్టీ నాయకులు తీవ్రంగా ఖండించారు. దీనికి వ్యతిరేకంగా ఉద్యమ కార్యాచరణ చేపట్టాలని నిర్ణయించారు. త్వరలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించి, అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేయాలని తీర్మానించారు.అలాగే కోట్ల విలువైన ప్రభుత్వ భూములను లూలు మాల్ సహా ప్రై వేట్ సంస్థలకు దారతత్వం చేయడాన్ని వ్యతిరేకి స్తూ ఉద్యమం కొనసాగించాలని నిర్ణయించారు. జీవీఎంసీ పరిధిలో వైసీపీ కార్పొరేటర్లు అభివృ ద్ధి కార్యక్రమాలపై జిల్లా కలెక్టర్, కమిషనర్‌లకు వినతిపత్రాలు సమర్పించాలనికూడా నిర్ణయించారు. పార్టీ బలోపేతం కోసం బూత్ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు కమిటీలు ఏర్పాటు చేయాలని సమావేశంలో సూచించారు.

ఈ సమావేశంలో మాజీ మంత్రులు గుడివాడ అమర్నాథ్, పసుపులేటి బాలరాజు, శాసన మండలి సభ్యులు, మాజీ ఎమ్మెల్యేలు, మాజీ మేయర్లు, కార్పొరేటర్లు, పార్టీ రాష్ట్ర ప్రతినిధులు, జిల్లా పార్టీ నాయకులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# బుట్టాయిగూడెంలో గృహాలకు స్థలాలు ఇవ్వండి



పంచాయితీ సర్పంచ్,పిట్టా రామారావు



**వి.ఆర్.పురం పెన్.పవర్.ఆగస్టు.31**
మండలంలోని గుండుగూడెం,చింతరేగుపల్లి,గ్రామంలో ఆదివారం స్థానిక సర్పంచ్ పిట్టా రామారావు,పీసా ఉపా అధ్యక్షులు కోటంజయరాజు గ్రామాల ప్రజలు పోలవరం ప్రధాన సమస్యలపై గ్రామ కమిటీ,సమావేశం నిర్వహించ దం జరిగింది. ఈ సందర్భంగా స్థానిక సర్పంచ్ పిట్టా రామా రావు పీసా ఉపాఅధ్యక్షులు కోటం జయరాజు మాట్లాడు తూ పోలవరం ప్రాజెక్టు కారణంగా సర్వం కోల్పోతున్న ని ర్వాసితులకు గృహాలకు స్థలాలు రాజవొమంగి,ఎటపాక తదితర గ్రామాలలో ప్రభుత్వ అధికారులు చూపించారు. నిర్వాసితులకు అధికారుల నుండి సమాచారం రాలేదు. నిర్వాసితులందరూ కోరేది.ఒక్కటే మాకు జీలుగుమిల్లి, బుట్టాయిగూడెం మండలాల పరిధిలో భూమికు భూమి, గృహాలకు స్థలాలు కూడా ఆ ప్రాంతంలోనే చూపించాలని, ప్రభుత్వ అధికారులను కోరారు.వరదలు కారణంగా గత పదిరోజుల నుండి మాకు రహదారులు వ్యవసాయకూలి పనులు లేక ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.వరదలు తగ్గిన వెంటనే చింతూ రు ఐ.టి.డి.ఎ.పిఓకు జిల్లా కలెక్టర్,కు కలసిమా సమస్య లపై వినతిపత్రం అందజేయడం జరుగుతుందని,తెలిపారు.గుండుగూడెం,చింతరేగుపల్లి,గ్రామాల్లోని మహిళలను పురుషులను కమిటీలుగా ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమం లో సర్పంచ్ పిట్టా రామా రావు,కోట%శీ% జయరాజు,సోడి రామారావు,పిట్టా టింకు కరుణాకర్,పాయం సత్యనారాయణ,మడివి బాలరాజు, సవలం దుర్గాప్రసాద్,ఉయకలక్ష్మణరావు,సోడి రవి,సోడి వెంకయ్య,పిట్టా వెంకయ్య,సోడి శంకర్,కె.బజారు,కె.రమేష్ కె.వెంకటేష్, ఎం.ముత్తయ్య, మహిళలు సోడి వీరమ్మ,పిట్టా రాజమ్మ,కట్టం బూబమ్మ,పి ట్టా నాగమ్మ,పిట్టా లక్ష్మి,పిట్టా కళావతి,గ్రామ పెద్దలు తది తరులు పాల్గొన్నారు.

## హైవేపై గుంతలు పూడ్చించిన ఎస్సై



**జీలుగుమిల్లి, పెన్ పవర్, ఆగస్టు 31 :** తల్లాడ- దేవరపల్లి జాతీయ రహదారి 516 డి తాటి యకులగూడెం గ్రామం వద్ద రహదారి పూర్తిగా గోతుల మయం అయ్యింది. ద్విచక్ర వాహనాలు, పెద్ద పెద్ద వాహనాలు వెళ్లాలంటే తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సిందే. ఒక్కొక్కసారి ఆ గోతులలో పడి వాహనాలు పాడై పోతున్నాయి. దీనితో ఏలూరు జిల్లా జీలుగుమిల్లి ఎస్సై వి క్రాంతి కుమార్ ఆదివారం స్పందించి జెసిబి సహాయంతో రహదారిని సదును చేయించి గుంతలను పూడ్చి వేయించారు. గత కొంతకాలంగా ఇక్కడ రహదారిపై గుంతలు ఉండడంతో ఎన్నో సమస్యలు ఎదుర్కొన్నామని వాహనదారులు పోపోయారు. స్థానికులు, వాహనదారులు ఎస్సైకి ప్రత్యేక అభినందనలు తెలిపారు. జాతీయ రహదారి పై వెళ్లే లారీ డ్రైవర్లు ఎస్సై సార్ సలాం అంటూ అభినందనలు తెలిపారు.

## గోదావరి తగ్గే వరకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలి





మండల తాసిల్దార్ అంకం శ్రీనివాస్

**సీతానగరం, పెన్ పవర్, ఆగస్టు 31:** గోదావరి తగ్గే వరకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సీతానగరం మండల తాసిల్దార్ అంకం శ్రీనివాస్ అన్నారు. మండలంలో ములకలంక గ్రామాల్లోనూ ఆదివారం సందర్శించి గోదావరి పరిస్థితులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా మండలంలోని వాగులు వంగలు చెరువులు గోదావరి నది ఉధృతంగా ప్రవహిస్తున్న తరుణంలో అధికార యంత్రాంగం వరదలు పూర్తిస్థాయిలో అదుపులోకి వచ్చేవరకు అప్రమత్తంగా ఉండాలని ముందస్తు ప్రణాళికల్లో భాగంగా ఎప్పటికప్పుడు ములక గ్రామాల్లో బోటుపై వెళ్లి రాకపోకలను ముంపు ప్రాంతాలను గుర్తించడం జరుగుతుందని. యధావిధిగా బోటుపై ములకలంక నుంచి బొబ్బిలిలంక రాకపోకలు యధావిధిగా సాగుతున్నాయని. ఒకవేళ గోదావరి ఉధృతి ఎక్కువుగా ఉన్న నేపథ్యంలో ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించడం సహాయక చర్యలు సిద్ధంగా ఉన్నాయని అన్నారు. ఎటువంటి ప్రాణ నష్టం జరగకుండా చర్యలు తీసుకుంటామని ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు సహాయక చర్యలు సిద్ధంగా ఉన్నాయని ఎప్పటికప్పుడు ములకలంక గ్రామ ప్రజలను బోటుపై వెళ్లి ప్రజలతో మాట్లాడటం జరుగుతుందని అన్నారు ఈ కార్యక్రమము వీఆర్వోలు వీఆర్ఏలు తదితరులు పాల్గొన్నారు,

## రాష్ట్ర టిడిపి అధ్యక్షునితో ఎమ్మెల్యే భేటీ



**జీలుగుమిల్లి, పెన్ పవర్, ఆగస్టు 31:**పోలవరం ప్రాజెక్టు పురోగతి, భవిష్యత్తు కార్యాచరణ వంటి విషయాలపై టిడిపి రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాస్ తో చర్చించినట్లు పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు అన్నారు. ఆదివారం బర్రింకలపాడు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ప్రకటనలో తెలిపారు. పార్టీ బలోపేతానికి సంబంధించిన వ్యూహాలు గ్రామస్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు జరుగుతున్న రాజకీయ పరిణామాలపై కూడా ఆత్మీయంగా చర్చించినట్లు తెలిపారు. నియోజకవర్గంలో ఎదుర్కొంటున్న సమస్యలు, అభివృద్ధి అవసరాలు, పోలవరం నియోజకవర్గానికి సంబంధించి పలు అంశాలపై సుదీర్ఘంగా చర్చించినట్లు ఎమ్మెల్యే బాలరాజు పేర్కొన్నారు.

## తాడేపల్లిగూడెంలో మన్ కీ బాత్ వీక్షణ




**తాడేపల్లిగూడెం, పెన్ పవర్ ఆగస్టు 31:**తాడేపల్లిగూడెం నియోజకవర్గంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో మన్ కీ బాత్ కార్యక్రమాన్ని ఆదివారం ఘనంగా వీక్షించారు. మహాత్మా గాంధీ శక్తి కేంద్రం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమం బిజెపి నియోజకవర్గ ఇంచార్జ్ ఈతకోట భీమా శంకరరావు (తాతాజీ) నివాసంలో జరిగింది.

దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రజలతో ప్రతి నెలా పంచుకునే మన్ కీ బాత్ కార్యక్రమాన్ని స్థానిక నేతలు, కార్యకర్తలు శ్రద్ధగా వీక్షించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రధాని పిలుపు ప్రతి ఒక్కరికి ప్రేరణనిచ్చేలా ఉందని పేర్కొన్నారు. దేశ అభివృద్ధి, ప్రజల సంక్షేమం దిశగా కేంద్ర ప్రభుత్వం కృషి చేస్తున్న విధానాలను మన్ కీ బాత్ ద్వారా ప్రతీ పౌరునికి చేరువ చేస్తున్నారని తెలిపారు.

ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు దువ్వా శ్రీను, కో-కన్వీనర్ రామగాని సత్యనారాయణ, పట్టణ సెక్రటరీ తమురుడ చిన్న, పెంటపాడు జనరల్ సెక్రటరీ ఆరాధ్యుల అంజి, పట్టణ కమిటీ సభ్యులు యార్నాల సూరిబాబు, రెడ్డి బుల్లిరాజు తదితరులు పాల్గొన్నారు.

## సైకిల్ తో ఆరోగ్యమే మహాభాగ్యం



**జగ్గంపేట, పెన్ పవర్, ఆగస్టు 31:** ఆరోగ్యమే మహాభాగ్యం అనే నినాదంతో ఎస్పీ బిందు మాధవ్ ఆదేశాల మేరకు ఆదివారం జగ్గంపేట లో ఎస్సై టి. రఘునాథరావు ఆధ్వర్యంలో సైకిల్ ర్యాలీ విజయవంతంగా నిర్వహించారు. జగ్గంపేట హైస్కూల్ నుంచి గ్రామ పురవీధులగుండా ర్యాలీ చేశారు. ఆరోగ్య అవగాహనతో పాటు, ప్రజల్లో శారీరక దృఢత్వం మరియు ఫిట్‌నెస్ ప్రాధాన్యతపై స్ఫూర్తిని నూరిపోసేలా ఈ ర్యాలీ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. పిల్లలకు సైకిల్ ముద్దు మోటార్ వాహనాలు వద్దు బ్రో అంటూ వారిని ప్రోత్సాహించారు. కార్యక్రమంలో పోలీసు సిబ్బంది ఉన్నారు.

## గుమస్తాలకు ఉచితంగా బైకులు అందించిన కార్తీక్ ఫిషరీస్ అధినేత





**ఉంగుటూరు, పెన్ పవర్ ఆగస్టు 31:**ఉంగుటూరు పరిధిలో పనిచేస్తున్న చేపల లోడింగ్ జట్టు కూలీలు, గుమస్తాల భద్రత కోసం గోపీనాథపట్నానికి చెందిన కార్తీక్ ఫిషరీస్ యాజమాన్యం ముందడుగు వేసింది. ఇటీవల దెందులూరు వద్ద జరిగిన చేపల లారీ ప్రమాదం నేపథ్యంలో, జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు చేపల లోడింగ్ సిబ్బంది లారీలపై ప్రయాణించడం నిషేధిస్తూ రెవెన్యూ అధికారులు పరిశ్రమల యాజమాన్యాలకు నోటీసులు జారీ చేసిన సంగతి తెలిసిందే.
ఈ నేపథ్యంలో, కార్తీక్ ఫిష్ ప్యాకింగ్ అధినేత చేకూరి నాగబాబు రాజు (నాగబాబు) తన సంస్థలో పనిచేస్తున్న సిబ్బంది, జట్టు కూలీలకు రూ.11 లక్షలతో 10 కొత్త ద్విచక్ర వాహనాలు, ప్రతి ఒక్కరికి హెల్మెట్లు కొనుగోలు చేసి శనివారం రాత్రి అందజేశారు.
రోజూ సుదూర ప్రాంతాలకు లారీలపై ప్రయాణించాల్సి వచ్చే కూలీలకు ఇకపై ఎలాంటి ప్రమాదాలు లేకుండా సురక్షిత రవాణా సౌకర్యం లభిస్తుందన్న ఆనందాన్ని ఉద్యోగులు వ్యక్తం చేశారు. నాగబాబు సామాజిక స్పృహతో తీసుకున్న ఈ నిర్ణయం అధికారులు, స్థానికులు ప్రశంసించారు.

## జిల్లా లీగల్ సర్వీసెస్ అధారిటీ ఆధ్వర్యంలో స్కూల్ విద్యార్థినిలకు అవగాహనా సదస్సు



**రాజమహేంద్రవరం, పెన్ పవర్, స్టాఫ్ రిపోర్టర్, ఆగస్ట్ 31:**జిల్లా లీగల్ సర్వీసెస్ ఆధారిటీ ఆధ్వర్యంలో ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జ్ ఎన్.రెడ్డి ప్రసన్న, మహిళా పోలీస్ వారు రాజమహేంద్రవరంలోని ప్రతిభ ఎడ్యుకేర్ స్కూల్లోని విద్యార్థినిలకు శనివారం అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 8 నుంచి 10వ తరగతి విద్యార్థినిలకు బాల్య వివాహాలు, వాటి వల్ల వచ్చే ఆరోగ్య సమస్యలు తదితర అంశాలపై సమావేశంలో వివరించారు. చిన్న వయస్సులోనే బాల్య వివాహాలు, వాటి వల్ల వచ్చే అనర్థాలు గురించి వివరించడం వల్ల బాల్య వివాహాలను అరికట్ట వచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినిలు, స్కూల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మానవతకు ఫ్రీజర్ బాక్స్ ను బహుకరించిన సింహాద్రి జనార్ధనరావు



**తాళ్ళపూడి, పెన్ పవర్, ఆగస్ట్ 31:**తాళ్లపూడి మండల మానవత స్వచ్ఛంద సేవా సంస్థ చైర్మన్ సింహాద్రి జనార్ధనరావుచే బహూకరించబడిన 75 వేల రూపాయల విలువ గల నూతన ఫ్రీజర్ బాక్స్ ను అన్నదేవరపేట గ్రామంలో ప్రారంభించబడినదని సంస్థ అధ్యక్షులు వెలుగుబంటి శ్రీనివాస్ తెలిపారు. మండల పరిధిలో ఇప్పటికే రెండు బాక్సులు అందుబాటులో ఉన్నాయని, ప్రజల అవసరాల మేరకు నూతన బాక్సును ప్రారంభించామని తెలిపారు. సంస్థ సభ్యులు, ప్రజలు అవసరమైన యెడల తమను సంప్రదించ వచ్చని అన్నారు. జిల్లా ఉపాధ్యక్షులు వాసిబోయిన చంద్రయ్య మాట్లాడుతూ శాంతి రథాలు, ఫ్రీజర్ బాక్సులు సంస్థ స్థాపకులు రామచంద్రారెడ్డి కల అని, విద్య, వైద్యంతో పాటు ఫ్రీజర్ బాక్సులు సంస్థ ద్వారా ఉచితంగా పంపిణీ చేస్తామని తెలిపారు. చైర్మన్ సింహాద్రి జనార్ధనరావు మాట్లాడుతూ సంస్థ ద్వారా మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతామని, కష్టకాలంలో ఆదుకోవాలన్నదే మానవత ధ్యేయమని అన్నారు. ఈ కార్యక్రమంలో రాజశేఖర్, వీరహనుమంతరావు, దోసయ్య, సురేష్, సుబ్బారావు, రామమోహన్, వెంకటేశ్వరరావు, సాయిబాబా, పోసిరావు, గ్రామస్థులు, యువత తదితరులు పాల్గొన్నారు.

## నేడే ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ

**వై రామవరం,పెన్ పవర్, ఆగస్టు 31:** మండలంలో ఎన్టీఆర్ భరోసా పింఛన్లను సోమవారం ఉదయం ఏడు గంటల నుండి పంపిణీ చేయడం జరుగుతుందని ఎంపీడీవోకే బాపన్న దొర తెలిపారు.

పింఛన్దారులు తమ ఇళ్ల వద్ద సోమవారం ఉదయం అందుబాటులో ఉండాలని సూచించారు. మండలంలో 3232 మంది పింఛన్దారులు ఉన్నారని, వీరికి 1,31,71,500 రూపాయలు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు.

# కూటమి ప్రభుత్వంలో గ్రామీణ రహదారులకు మహర్దశ

ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ



**జగ్గంపేట, పెన్ పవర్, ఆగస్టు 31:** గత వైసీపీ ప్రభుత్వంలో అభివృద్ధికి నోచుకోని గ్రామీణ రహదారులకు మహర్దశ పట్టిందని జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ అన్నారు. జగ్గంపేట మండలం మామిడాడ నుండి ఏలేశ్వరం మండలం అప్పనపాలెంకు మూడు కిలోమీటర్లు రూ.1.20కోట్లతో బీటీ రోడ్డుకు ఎమ్మెల్యే నెహ్రూ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మామిడాడ చుట్టుపక్కల ఐదు గ్రామాల ప్రజలు ఏలేశ్వరం వెళ్లేందుకు మామిడాడ నుండి అప్పన్నపాలెం వెళ్లేందుకు మూడు కిలోమీటర్లు పంచాయతీరాజ్ నిధులతో కోటి 20 లక్షల రూపాయలతో తారు రోడ్ నిర్మాణానికి శంకుస్థాపన చేశామన్నారు. అప్పనపాలెం వద్ద గత వరదల్లో బ్రిడ్జి కూలిపోవడం జరిగిందని రాబోయే రోజుల్లో 10 కోట్ల రూపాయలతో బ్రిడ్జి నిర్మాణం కూడా చేపట్టడం జరుగుతుందని అన్నారు. అంతవరకు ఇర్రిపాక వద్ద ఏలేరు నదిపై తాత్కాలిక వంతెన నిర్మాణం జరిగిందని ప్రజలు ఆ బ్రిడ్జిని ఉపయోగించుకోవచ్చని అన్నారు. రామవరం, రాజుపాలెం రోడ్డుకు 14 కోట్లు మంజూరయ్యాయని ఆ నిధులు కాంట్రాక్టర్ తీసుకుని పనిచేయటం లేదని తాత్కాలిక మరమత్తులకు 28 లక్షల రూపాయలు విడుదల చేయడం జరిగిందని వారం రోజులనే పనులు పూర్తి మొదలుపెట్టడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ వి ఎస్ అప్పలరాజు, జీను మణిబాబు, ఆర్యవైశ్య డైరెక్టర్ కొత్త కొండబాబు, పాలచర్ల నాగేంద్ర చౌదరి, రేఖ బుల్లి రాజు, మండపాక అప్పన్న దొర, పంచాయతీరాజ్ ప్రాజెక్టు డి ఈ గంగాధర్, గల్లా శ్రీను, ఎంపీటీసీ వేగి చల్లారత్నం రామకృష్ణ, పెంటకోట సత్యనారాయణ, సర్పంచ్ కర్రీ సూర్యకుమారి శ్రీనివాస్, బోదిరెడ్ల సుబ్బారావు, గండే కాశి, రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు పస గొడుగుల బాబురావు, తదితరులు పాల్గొన్నారు.

# మాజీ మంత్రి తానేటి వనితను పరామర్శించిన మాజీ మంత్రి, ఎమ్మెల్యే



**రాజమహేంద్రవరం, పెన్ పవర్, స్టాఫ్ రిపోర్టర్, ఆగస్ట్ 31:**
మాజీ హోంమంత్రి తానేటి వనిత మావయ్య, ఆమె భర్త తానేటి శ్రీనివాస్ తండ్రి తానేటి బాబురావు ఇటీవల మృత చెందారు. ఆదివారం పాలకొల్లులోని స్వగృహంలో జరిగిన కార్యక్రమానికి హాజరై వైఎస్సార్సీపీ తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షులు చెల్లుబోయిన వేణు గోపాల్ కృష్ణ, రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షులు జక్కంపూడి రాజా బాబురావు చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. పెద్దేవం గ్రామ ఉప సర్పంచ్, వైఎస్సార్సీపీ తూర్పుగోదావరి జిల్లా వైసీపీ ప్రచార కమిటీ మాజీ అధ్యక్షులు తోట రామకృష్ణ, కొవ్వూరు మండలం మాజీ అధ్యక్షులు సుంకర సత్యనారాయణ తదితరులు నివాళులర్పించిన వారిలో ఉన్నారు.

# పోలీసుల కనుసన్నలలో గణేష్ నిమజ్జనాలు



**జగ్గంపేట, పెన్ పవర్, ఆగస్టు 31:** వినాయక చవితి పురస్కరించుకుని ఐదు రోజులు ముగియడంతో ఆదివారం పలుచోట్ల గణపతులను నిమజ్జనాలకు తరలించారు. జగ్గంపేట-గుర్రప్పాలెం రోడ్డులో ఉన్న పుష్కర కాలువ వద్ద గణపతులను నిమజ్జనాలు చేశారు. పుష్కర కాలువ వద్ద జగ్గంపేట సీఐ వై ఆర్ కే శ్రీనివాస్ తమ సిబ్బందితో నిమజ్జనాలను పర్యవేక్షించారు. కాలువలోకి అందరినీ దిగనీయకుండా తగు జాగ్రత్తలు తీసుకున్నారు. నిమజ్జనాలకు వచ్చే భక్తులు జాగ్రత్తలు పాటించాలని పలు సూచనలు చేశారు. నిమజ్జనాలు జరిగే ప్రాంతాల్లో ఎటువంటి ఇబ్బంది జరగకుండా పోలీసులు దగ్గర ఉండి నిమజ్జనాలు చేయించారు.

# మహానేత రాజశేఖరరెడ్డి వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించాలి

- వైసీపీ కో ఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబు



కిర్లంపూడి, పెన్ పవర్, ఆగస్టు 31: ఈ నెల 2వ తేదీన మహానేత దివంగత వైఎస్ రాజశేఖరరెడ్డి వర్ధంతి వేడుకలును నియోజకవర్గ వ్యాప్తంగా ఘనంగా నిర్వహించాలిని ప్రత్తిపాడు నియోజకవర్గం కో ఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబు పార్టీ నాయకులు కు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. వైఎస్సార్ వర్ధంతి సందర్భంగా పట్టణ మండల,కేంద్రాలు, గ్రామాల్లో విగ్రహాలు శుభ్రపరిచి నివాళు లర్పించాలని కోరారు. ముద్రగడ గిరిబాబును సీనియర్ న్యాయవాదులు చెలంకూరి రామకృష్ణ, లింగంపల్లి శివకుమార్ కలిసి ముద్రగడ పద్మనాభం ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసు కొని త్వరగా కోలుకోవాలని భగవంతుణ్ణి ప్రార్థించారు.

# అనారోగ్యంతో బాధపడుతున్న పలువురికి "కంబాల" చేయూత

- వైద్య ఖర్చులకు కంబాల 64,000 రూపాయలు విరాళం



**గోకవరం, పెన్ పవర్,ఆగస్టు 31:** మండలంలో అనారోగ్యంతో బాధపడుతున్న పలువురికి విశ్వహిందూ ధర్మపరిరక్షణ రామసేన అధ్యక్షులు, బీజేపీ నాయకులు కంబాల శ్రీనివాసరావు చేయూత అందించారు. అనారోగ్యంతో బాధపడుతున్న పలువురికి వైద్య ఖర్చులకు 64,000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. స్థానిక న్యూ అంబేద్కర్ కాలనీకి చెందిన మందపాటి నాగేంద్రుడు రోడ్డు ప్రమాదంలో గాయాలయ్యాయి, అతనికి ఇంటికి వెళ్లి కంబాల శ్రీనివాసరావు పరామర్శించి 10,000 రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. అలాగే అరుంధతి పేటలో ఏనుగుల వెంకయ్యమ్మకి నడుములో ఇన్ఫెక్షన్ వచ్చి చికిత్స పొందుతుంది. ఆమెను పరామర్శించి 10,000 రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. అలాగే ఇదే పేటలో అనారోగ్యంతో బాధపడుతున్న చీపురుపల్లి రాజ్యలక్ష్మికి 2,000 రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. అనంతరం పాత అంబేద్కర్ కాలనీలో డొక్కా శివ శంకర్ కాలుకు ఇన్ఫెక్షన్ వచ్చి, మంచానికే పరిమితం అయ్యాడు. అతనిని పరామర్శించి, వైద్య ఖర్చులకు 10,000 రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. వెలంపేటలో బీజేపీ కార్యకర్త పిల్లి హర్ష, పెద్దనాన్న పిల్లి నిరంజన్ నడుము, కాలు విరిగిపోయి నడవలేని స్థితిలో ఉన్నాడు, అతని పరామర్శించి,10,000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. మండలంలోని రంప యర్రంపాలెం గ్రామానికి చెందిన బీజేపీ కార్యకర్త జీ. సతీష్, అతని తల్లిదండ్రులు, వెంకటేష్, పద్మలు అనారోగ్యంతో బాధపడుతున్నారు వారిని పరామర్శించి, వైద్య ఖర్చులకోసం 10,000 రూపాయలు ఆర్థిక సహాయం చేసారు. అలాగే ఇదే గ్రామానికి చెందిన గురువేల రామకృష్ణ పక్షవాతంతో మంచానపడ్డాడు. అతనికి 7,000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. పెంటపల్లి గ్రామానికి చెందిన జలతరపు లక్ష్మి అనారోగ్యంతో బాధపడుతుంది. ఆమెను పరామర్శించి 5,000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో రామసేన అధ్యక్షులు, బీజేపీ నాయకులు వరసాల ప్రసాద్, బత్తుల నానాజీ, కంబాల యువసేన అధ్యక్షులు, ఉంగరాల మణిరత్నం, పసల గణేష్, దేశాల నరేష్, నాగ రమేష్, వెంకన్న దొర, కాళ్ళ బుజ్జి, కాకర దుర్గారావు, మండే గౌతమ్, మందపాటి సతీష్, కేబుల్ రాజు, పిల్లి హర్ష తదితరులు పాల్గొన్నారు.

# మెట్ట ప్రాంతంలో అంతరిస్తున్న సీతాఫలాల చెట్లు





**గోపాలపురం,పెన్ పవర్ ఆగస్టు 31:** పల్లెల్లో కాలానుగుణంగా అనేక రకాల కాయలు,పండ్లు కాస్తూ ఉంటాయి.వేసవిలో మామిడి,జీడి మామిడి,పనస,శీతకాలంలో నరింజ,వర్షాకాలంలో బత్తాయి,సీతాఫలం తదితర కాయలు పండ్లు కాస్తూ ఉంటాయి.ముఖ్యంగా మార్కెట్లో దర్శనమిచ్చేవి సీతాఫలాలు.అనేక పోషకాలు కలిగిన సీతాఫలాలు మెట్ట ప్రాంతంలో దాదాపుగా అంతరించిపోతున్నాయని చెప్పొచ్చు.రెండు మూడు దశాబ్దాల కిందట మెట్ట ప్రాంతంలో పొలం గట్లు,పొలాల్లో ఎక్కడ చూసినా సీతాఫలం చెట్లు ఉండేవి.వర్జీనీయ పొగాకు పంట పుణ్యమా అంటూ పొలాల్లో ఎక్కడ పడితే అక్కడ కనిపించే సీతాఫలాల చెట్లు దాదాపుగా అంతరించిపోయాయనే చెప్పవచ్చు.ఎన్నో పోషక విలువలు కలిగి సుదీర్ఘ చరిత్ర కలిగిన ఈ సీతాఫలాలు మెట్ట ప్రాంతంలోని గోపాలపురం,కొయ్యలగూడెం,దేవరపల్లి,నల్లజర్ల,జంగారెడ్డిగూడెం మండలాలతో పాటు గిరిజన గ్రామాల నుండి పట్టణాలకు ఎగుమతి అవుతూ ఉండేవి.సీత ఫలాలను తాటాకు బుట్టలో పెట్టి తాడులతో కట్టి నిడదవోలు,తాడేపల్లిగూడెం,ఏలూరు,విజయవాడ,రాజమండ్రి తదితర ప్రాంతాలకు ఎగుమతి చేస్తూ ఉండేవారు.వర్షాకాలంలో ఆగస్టు,సెప్టెంబర్ నెలల్లో సీతాఫలాల పంట ఉండేది.పక్వానికి వచ్చిన కాయలను కోసి కొందరు చిరు వ్యాపారులు అమ్మకాలు సాగిస్తూ ఉండేవారు.ఈ ఫలాల కారణంగా ఇటు రైతుకు ఆదాయం రావడంతో పాటు కూలీలకు చేతినిండా పని ఉండడం,చిరు వ్యాపారులకు వ్యాపార లావాదేవీలు జరుగుతూ ఉండేది.ప్రస్తుతం రాను రాను చెట్లు అంతరించిపోతూ ఉండడంతో గతంలో దేశవాలి సీతాఫలాలతో ఒక వెలుగు వెలిగిన మెట్ట ప్రాంతం ప్రస్తుతం సీతాఫలాలు లేక ఉసురుమంటూ ఉంది.మెట్ట ప్రాంతంలోని సీతాఫలాల కాయలు సహజ సిద్ధంగా కాయలు కాస్తాయి.దేశవాళీ రకానికి చెందినవి కావడంతో ఎంతో రుచికరంగా ఉంటాయి.అదే తూర్పుగోదావరి జిల్లా మెట్ట ప్రాంతంలోని పండ్లకు రుచులో వ్యత్యాసం ఉంటుంది.అక్కడ చెట్లకు నీరు పెట్టడం మందులు వేయడం వంటి కారణంగా ఆ కాయలు పరిమాణంలో పెద్దగా ఉండడం రుచి విషయానికి వస్తే కాస్త తక్కువ ఉండడం పరిపాటి.మెట్ట ప్రాంతంలోని కాయలు సహజ సిద్ధంగా కాస్తయి కాబట్టి వీటిలో విటమిన్ సి,బి,కాల్షియం,ఐరన్,యాంటీ ఆక్సిడెంట్స్ వంటివి పుష్కలంగా ఉంటాయి.అంతేకాకుండా ఈ సీతాఫలాలు తినడం వలన గుండెకి సంబంధించిన వ్యాధుల నుండి ఉపశమనం పొందవచ్చు అని కొందరు వైద్యులు చెబుతున్నారు.అలాగే ఎముకలు దృఢంగా ఉండడం,సీతాఫలంలో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు క్యాన్సర్ వంటి వ్యాధులను రాకుండా అడ్డుపడడం వంటి లాభాలు ఈ పండు తినడం వలన చేకూరుతాయి అనేటువంటిది పలువురు అభిప్రాయం.గతంలో ఈ పండ్లు రహదారులకు ఇరుపక్కల పెద్ద గుట్టలుగా అమర్చి రాకపోకలు సాగించే వారికి అమ్ముతూ ఉండేవారు.ప్రస్తుతం చెట్లు దాదాపు 90% అంతరించిపోవడంతో అక్కడక్కడ ఉన్న చెట్లు కాస్త కూస్తో కాయడంతో అవి దొరకడమే సీతాఫలాల ప్రేమికులకు గగనం అయిపోయిందని చెప్పవచ్చు.ఈ నేపథ్యంలో సంబంధిత ఉద్యానవన శాఖ అధికారి స్పందించి సీతాఫలాలపై రైతులకు అవగాహన కల్పించి అవి పొలం గట్లు,ఖాళీ స్థలాల్లో పెంచే విధంగా చైతన్య పరచాలని పలువురు కోరుతున్నారు.

# పూర్వ విద్యార్థుల ఆధ్వర్యంలో మెగా మెడికల్ క్యాంప్, నూతన లైబ్రరీ ప్రారంభం

ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ



**గోకవరం, పెన్ పవర్,ఆగస్టు 31:** మండలంలోని భూపతిపాలెం రెసిడెన్షియల్ గురుకుల పాఠశాలలో పూర్వ విద్యార్థులు ఆదివారం మెగా మెడికల్ క్యాంపుతో పాటు పలుసేవా కార్యక్రమాలను నిర్వహించారు. స్కూల్లో ఉన్న విద్యార్థులు అందరికీ కంటి చూపు పరీక్షలు, చర్మవ్యాధులు, దంత సమస్యలపై మెడికల్ క్యాంపుఏర్పాటు చేశారు. అనంతరం లక్ష రూపాయలతో లైబ్రరీకి పుస్తకాలు అందించారు. ఈ కార్యక్రమానికి జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ ముఖ్య అతిథిగా హాజరై కార్యక్రమాలను ప్రారంభించారు. పూర్వ విద్యార్థుల నూతన కమిటీ ప్రెసిడెంట్ సుజ్ఞాన్ కుమార్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ భూపతిపాలెం రెసిడెన్షియల్ స్కూలుకు పూర్వ విద్యార్థులు అనేక సేవా కార్యక్రమాలు చేస్తూ గురుకుల పాఠశాల అభివృద్ధికి ఎంతో కృషి చేస్తున్నారని ఈరోజు విద్యార్థులకు వైద్య పరీక్షలు, వారి మేధోసంపత్తికి ఎంతో ఉపయోగపడే బుక్స్ లైబ్రరీకి అందజేయడం అభినందనీయమని, మీరు కూడా అదే స్థాయిలో కష్టపడి చదువుకుని రాష్ట్రస్థాయిలో ర్యాంకులు సాధించాలని విద్యార్థులను ఎమ్మెల్యే కోరారు. అనంతరం మెడికల్ క్యాంపులో పాల్గొన్న డాక్టర్స్ ని ఘనంగా సత్కరించి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్వీఎస్ అప్పలరాజు, మండల టిడిపి అధ్యక్షులు పిల్లా చంటిబాబు, పోతుల మోహనరావు, భూపతిపాలెం గురుకుల పాఠశాల చైర్మన్ గల్లా రాము, సర్పంచులు యిదుదల అర్జున్ రావు, కమ్మిల వెంకటేశ్వరరావు,బదిరెడ్డి అచ్చన్న దొర, దాసరి సీతారామకృష్ణ, ఎస్ బాబు, పోసిన ప్రసాద్, వైస్ చైర్మన్ రాజీవ్, మెడికల్ క్యాంపు డాక్టర్లు డా.కాటన్,డా.అడ్డాలసత్యనారాయణ,డా.వివిమూర్తి,అలుమ్ని అసోసియేషన్ పూర్వఅధ్యక్షుడు రత్నకుమార్, వర్మ పి.బి. శ్రీనివాస్,వైస్ ప్రెసిడెంట్ పరమహంస, జయచంద్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ శ్రీహరి పి ఎస్ కె నాగేశ్వరరావు, ప్రసాదబాబు గోపాల్ , ఈసీ మెంబర్ పట్టాభి , అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# పెద్దేరులో జోరుగా గణేశుని నిమజ్జనాలు





**వై రామవరం,పెన్ పవర్, ఆగస్టు 31:** మండల సరిహద్దులో ఉన్న పెద్దేరులో ఆదివారం మధ్యాహ్నం నుండి రాత్రి వరకు జోరుగా గణేశుని నిమజ్జనాలు జరిగాయి.

వినాయక చవితి ఉత్సవాలు ప్రారంభమైన నాటి నుండి నేటి వరకు భక్తులతో విశేష పూజలందుకున్న గణనాథులు గురువారం ఆయా గ్రామస్తులు పెద్దేరులో ఘనంగా నిమజ్జనం చేశారు. దాలిపాడు నుండి బయలుదేరిన గణనాథుడు వై. రామవరం వరకు వెళ్లి అక్కడ నుండి దేవరమడుగుల సమీపంలో ఉన్న పెద్దేరులో గురువారం రాత్రి 7 గంటలకు నిమజ్జనం చేశారు. అదేవిధంగా పి. ఎర్రగొండలో నుండి బయలుదేరిన గణనాథున్ని పెద్దేరులో నిమజ్జనం చేశారు. వివిధ గ్రామాల నుండి కూడా గణనాథులను పెద్దేరులో నిమజ్జనం చేశారు. పెద్దేరు ఉదృత్వంగా ప్రవహిస్తూ ఉండడంతో దుచ్చర్తి పోలీసులు ఏ విధమైన అవాంఛనీయ సంఘటనలు జరగకుండా బందోబస్తు నిర్వహించారు. ఏ విధమైన అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నిమజ్జన కార్యక్రమం పూర్తి చేయడం జరిగిందని భక్తులు తెలిపారు.

# ఏపీఎస్ఆర్టీసీలోఎన్.వి.రావు సేవలు ప్రశంసనీయం.



**ఏలేశ్వరం, పెన్ పవర్, ఆగస్టు 31:** ఏపీఎస్ ఆర్టీసీ లో కండక్టర్గా పనిచేసిన నాగులపల్లి వెంకటరావు(ఎన్.వి. ఎన్. రావు) సేవలు ప్రశంసనీయమని ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా రీజినల్ కార్యదర్శి పి. సత్యా నందం అన్నారు. స్థానిక ఎన్ కన్వెన్షన్ హాల్లో ఎన్వీఎన్ రావు రిటైర్మెంట్ ఫంక్షన్ ఆదివారం నిర్వహించారు. దీనికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న సత్యానందం మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ పదవి విరమణ అనంతరం తాము పని చేసిన సంస్థకు, సమాజానికి ఎంతో కొంత సేవ చేయాలని అన్నారు. 37 సంవత్సరాలుగా ఏపీఎస్ఆర్టీసీ ఏలేశ్వరం డిపోలో కండక్టర్ గా విధులు నిర్వహించి పదవి విరమణ చేపట్టిన నాగులపల్లి వెంకటరావు (ఎన్ వి ఎన్ రావు) కు శుభాభినందనలు తెలిపారు. ప్రతి ఒక్కరికి ఏదో ఒక రోజు పదవి విరమణ తప్పదు అన్నారు, తదనంతరం తాము పని చేసిన సంస్థకు సమాజానికి తమ యొక్క సూచనలు సలహాలను అందించాలని కోరారు. ఎంప్లాయిస్ యూనియన్ డిపో కార్యదర్శి యు బి ఎం కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన సన్మాన సభ కార్యక్రమంలో కుమార్ మాట్లాడుతూ ప్రతి ఒక్క కండక్టర్ ఎన్.వి రావును ఆదర్శంగా తీసుకోవాలన్నారు. 37 సంవత్సరాల సర్వీసులో ఏ ఒక్క చిన్న రిమార్క్ లేకుండా విధులు నిర్వహించడం అంటే సామాన్యమైన విషయం కాదన్నారు. క్రమశిక్షణతో విధులు నిర్వహించిన ఎన్ వి రావు ప్రతి ఒక్కరికి ఆదర్శప్రాయుడన్నారు. తొలుత ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో పదవీ విరమణ పొందిన ఎన్ వి రావు దంపతులను ఘనంగా సన్మానించారు. అనంతరం ఎంప్లాయిస్ ర్యాలీగా ఊరేగింపు లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్ జి వి సత్యనారాయణ, డిపో డిఎం ఆఫీస్ ఇంచార్జ్ జి.వి.రామారావు , ట్రాఫిక్ ఇంచార్జ్ కె.రుక్మిణి దేవి ,ఏలేశ్వరం డిపో ఎన్.ఎమ్. యు కార్యదర్శి కె.త్రిమూర్తులు గారు, యునైటెడ్ వర్కర్స్ నాయకులు ఎన్.పి.రావు, కె . మాణిక్యం , ఎంప్లాయిస్ యూనియన్ డిపో అధ్యక్షులు బి.ఎన్.బాబు , ఎల్.వి.ఎస్. నారాయణ ఎడిసి, జి.ఎస్.నారాయణ ఎడిసి, యూనియన్ నాయకులు బి.వి.రావు , ఎం.ఆర్.క్రిష్ణ , అనురాధ , జక్కాశ్రీను, ఎల్.ఎన్.రావు , గంగారావు, వీరవరం శ్రీను, యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.

## జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ ద్వారా ఆటో కార్మికులకు ఆర్థిక సహాయం.





**కిర్లంపూడి, పెన్ పవర్, ఆగస్టు 31:**కిర్లంపూడి మండలం జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆటో కార్మికులకు ఆదివారం జగపతినగరం గ్రామంలో గౌరీ శంకరుల ఆలయం వద్ద బియ్యం బస్తాలు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ప్రభుత్వం వచ్చిన తర్వాత రాష్ట్రంలో మహిళలకు ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించారు. దీంతో ఆటో కార్మికులకు జీవనోపాధి కరువైంది. జగంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ఆటో కార్మికులను ఆదుకోవాలనే ఉద్దేశంతో జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ ద్వారా తన వంతు సహాయంగా ఆటో కార్మికుల కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించారు. టిడిపి కాకినాడ జిల్లా అధ్యక్షులు జ్యోతుల నవీన్ కుమార్ ఆధ్వర్యంలో జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జగపతినగరం చిల్లంగి, కిర్లంపూడి ఆటో కార్మికుల కుటుంబాలకు బియ్యం బస్తాలు ఆదివారం జగపతినగరం గౌరీ శంకర్ రామాలయం వద్ద పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా టిడిపి నాయకులు తూము కుమార్, కిర్లంపూడి సొసైటీ చైర్మన్ కుర్ల చినబాబు, మండల టిడిపి ఉపాధ్యక్షుడు ఆళ్ల శ్రీమన్నారాయణ, కాళ్ళ వెంకటేష్ చేతుల మీదుగా ఆయా గ్రామాల ఆటో కార్మికుల కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలు కు ఉచిత బస్సు ప్రయాణం తో ఆటో కార్మికులకు ఆర్థిక భారం పడిందన్నారు. అందుకే ఈ సహకారం అందించడం జరిగింది అన్నారు . ఈకార్యక్రమంలో టిడిపి నాయకులు గుడాల రాంబాబు టిడిపి గ్రామ కమిటీ అధ్యక్షుడు మద్దాల మణికంఠ స్వామి, ఆదారి నానాజీ, మదిరెడి సూరిబాబు, దిడ్డి చిట్టి బాబు, యూనిట్ ఇన్ చార్జి పెంటకోట శివ,మద్దాల లోవ,వల్లూరి దుర్గ పాల్గొన్నారు.

## ఘనంగా దివంగత నల్లా సూర్యచంద్రరావు వర్ధంతి వేడుకలు



**అమలాపురం.పెన్ పవర్ ఆగస్టు 31:** కాపు రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర కన్వీనర్, దివంగత నేత నల్లా సూర్యచంద్రావు13 వ వర్ధంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులు, కుమారులు సంజయ్, అజయ్, కాపు రిజర్వేషన్ పోరాట సమితి వ్యవస్థాపకులు,మాజీ మున్సిపల్ చైర్మన్ నల్లా విష్ణుమూర్తి, బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి నల్లా పవన్ కుమార్,స్థానిక ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు,టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి మెట్ల రమణబాబు,అముడా చైర్మన్ అల్లాడ స్వామినాయుడు, జనసేన నాయకులు కల్వకోలను తాతాజీ ,నల్లా సూర్యచంద్రరావు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం నల్లా పవన్, నల్లా సంజయ్ నల్లా గార్డెన్, మహిపాలవీధి, గండు వీధి లలో వున్న ఆయన విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం నల్లా సూర్యచంద్రరావు అభిమానులు ప్రభుత్వ ఆసుపత్రిలో పళ్ళు ,బ్రెడ్డు పంచి పెట్టడం,రక్తదాన శిబిరం లాంటి పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాలలో కౌన్సిలర్ ఎడిదా శ్రీను, ఆర్డీఎస్ ప్రసాద్, కౌన్సిలర్ ఆశెట్టి ఆదిబాబు, మాజీ జడ్పీటీసీ దేశంశెట్టి లక్ష్మీనారాయణ,గోకరకొండ గంగన్న స్వామి,అరిగెల నాని మరియు నల్లా సూర్యచంద్రావు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## చట్టాల పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలి: న్యాయమూర్తి గోపీనాథ్.






**ఏలేశ్వరం, పెన్ పవర్, ఆగస్టు 31:** చట్టాల పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని ప్రత్తిపాడు కోర్ట్ న్యాయమూర్తి లంక గోపీనాథ్ అన్నారు. ఏలేశ్వరం నగర పంచాయతీ మీటింగ్ హాల్లో న్యాయ అవగాహన సదస్సు శనివారం నిర్వహించారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడు రాజాల చిట్టిబాబు అధ్యక్షతన జరిగిన న్యాయ అవగాహన సదస్సుకు జడ్జ్ గోపీనాథ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 21వ శతాబ్దంలోనూ బాల్యవివాహాలు జరుగుతుండడం, వాటిని ప్రోత్సహించడం దురదృష్టకరమన్నారు. బాల్య వివాహాలు చేసిన , ప్రోత్సహించినా నేరమేనని అటువంటి వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవడం చట్టప్రకారం సాధ్యమన్నారు. వివాహ వయసు రాకుండా బాలికలకు వివాహాలు జరిపించడం వల్ల మానసికంగానూ, శారీరకంగానూ బాలికలు అనేక అనారోగ్య సమస్యల పాలవుతున్నారని అన్నారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఆర్ చిట్టిబాబు మాట్లాడుతూ పట్టణాలు, మారుమూల ప్రాంతాలలో సైతం బాల్య వివాహాలు జరుగుతుంటే వెంటనే ఐసిడిఎస్ అధికారులకు, అంగన్వాడీ కార్యకర్తలకు సమాచారం అందించాలని కోరారు. ప్యానల్ అడ్వకేట్ అవసరాల దేవి మాట్లాడుతూ మహిళలకు కల్పించిన ప్రత్యేక చట్టాలపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని, న్యాయ సలహా సహకారాల కోసం ఎల్లవేళలా న్యాయ విజ్ఞాన సదస్సు అందుబాటులో ఉంటుం దన్నారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు బుగతా శివ, చిట్టం శెట్టి పుల్లయ్య, న్యాయవాదులు బి జాన్ బాబు, ఎం రత్నకుమారి, సి డి పి ఓ పద్మావతి, డాక్టర్ పద్మావతి అంగన్వాడి, ఆశ కార్యకర్తలు,మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## వరద బాధితులకు నిత్యావసర సరుకులు అందించాలి.



**-టిడిపి మండల నాయకులు కార్యకర్తలు**

**వి.ఆర్.పురం పెన్.పవర్.ఆగస్టు 31**

బారీ వర్షాలు కారణంగా వరదలు ఉదృతంగా రావడంతో రహదారులు దిగ్బందం కావడంతో వరద బాధితులకు నిత్యావసర,సరుకులు వైద్య సదుపాయాలు గోదావరి, శబరి వరదలలో చిక్కుకున్న మండలంలోని గ్రామాలవరద బాధితులకు తక్షణమే ఏర్పాటు చేయాలని,తెలుగు దేశం పార్టీ, నాయకులు బృందం మండల తహసీల్దార్,సరస్వతి కు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా టిడిపి మండల బృం దం జడ్పీటీసీ వాళ్ళ రంగారెడ్డి,మాట్లాడు తూ విలీన మం డలాల్లో పోలవ రం,ప్రాజెక్టు బ్యాక్ వాటర్, కారణంగా పోల వరం నిర్వాసితులు నానా ఇబ్బందులు పడుతున్నారని,తక్షణమే ప్రజలకు నిత్యావసర సరుకులు వైద్య సేవలు అందించాలని,సూచించారు.తహసిల్దార్ సర స్వతికు కలిసి వినతి పత్రం ఇచ్చిన వారిలో తెలుగు దేశం పార్టీ మండల అధ్యక్షులు ఆచంట శ్రీనివాస్,జడ్పీ.టి.సి వాళ్ళ రంగారెడ్డి,టిడిపి సీనియర్ నాయకులు బొర్రా నర సింహా రావు,సీనియర్ నాయకులు వాణిజ్య విభాగం ని యోజక వర్గ ఇంచార్జీ బీరక ప్రకాశ రావు,తదితరులు పాల్గొన్నారు

# విలీనంను వదలని వరద

- పది రోజులుగా వీడని వరద
- భయంతో విలీన ప్రజలు








**కూనవరం,పెన్ పవర్,ఆగస్టు 31.**ఎగువన కురిసిన భారీ వర్షాలకు గోదావరి,శబరి నదులు ఉగ్రరూపం దాల్చి విలీన మండలాల ప్రజలను వదలని వరద.పది రోజులుగా గోదావరి,శబరి నదులు తగ్గుతూ,పెరుగుతూ మండల కేంద్రాన్ని చుట్టుముట్టి ఏ క్షణంలో ఏమి జరుగుతుందోనని ప్రజల్లో ఆందోళన మొదలైంది.ఎటు చూసినా గోదావరి,శబరి వరద మండల కేంద్రాన్ని చుట్టుముట్టి,ఇళ్లల్లోకి చేరి,రహదారులకు ఆనుకొని,వరద ప్రవహిస్తుండడంతో ప్రజలకు ఏమి జరుగుతుందో తెలియక ఆందోళన చెందుతున్నారు.గత నెల రోజులుగా ఒకవైపు భారీ వర్షాలు మరోవైపు వరదలతో ప్రజలకు పనులు లేక అర్ధాకలితో జీవిస్తున్న పరిస్థితి.రెండు జీవనదులు వలన గోదావరి శాంతించింది అన్నంతనే,శబరి ఉగ్రరూపం దాల్చడం జరుగుతుంది. మండలంలో వరద ప్రభావానికి కొండ్రాజుపేట కాజ్వే పై గత 20 రోజులుగా వరద చేరి 15 గ్రామాలు రాకపోకలు నిలిచిపోయాయి. కూనవరం నుండి భద్రాచలం వెళ్లే ప్రధాన రహదారి పోలిపాక, మురుమూరు వద్ద వరద నీరు ప్రవహిస్తుండడంతో రాకపోకలు స్తంభించిపోయాయి.కూనవరం వద్ద వరద ప్రవాహం సాయంత్రం7గం 46.20 అడుగుల వద్ద కొనసాగుతుంది.భద్రాచలం వద్ద గోదావరి నీటిమట్టం ఉదయం 8 గం 48 అడుగులకు చేరుకొని ప్రవహిస్తూ,సాయంత్రం 8 గంటలకు1 పాయింట్ తగ్గి 47.90 వద్ద వరద ప్రవహిస్తుంది.రెండు రోజుల నుండి భద్రాచలం వద్ద రెండవ ప్రమాద హెచ్చరిక కొనసాగుతుంది.

## వరద బాధితులకు అండగా ఉంటా వై.సి.పి.

- వరద బాధితులను ఆదుకోవాలి.వై.సి.పి.
- వై.సి.పి.మండల నాయకులు కార్యకర్తలు



**వి.ఆర్.పురం పెన్.పవర్.ఆగస్టు.31:**వరద బాధితులను ఆదుకోవాలని,వై.సి.పి,మండల నాయకులు ఆదివారం మండల తహసిల్దార్,సరస్వతి,కు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా వై.సి.పి, పార్టీ మండల నాయకులు మాట్లాడుతూ వరద బాధితులు అంటే కూటమి ప్రభుత్వానికి ఎందుకు అంత చిన్న చూపు అని ప్రశ్నించారు.వరద బాధిత ప్రజలు రహదారులు పైకి రాక ముందే బాధితులను ఆదుకోవాలని,నిత్యవసర సరు కులు అందించాలని,డిమాండ్ చేశారు.వరద బాధి తులకు అండగా వై.సి.పి,పార్టీ ఉంటుందని,భరోసా ఇచ్చారు. మండలంలో వారంరోజుల నుండి శబరి, గోదావరి, వరదలు ఉధృతంగా రావడంతో మండల కేంద్రానికి రాకపోకలు అంతరాయం ఏర్పడిందని,వారం రోజుల నుండి వడ్డిగూడెం,వడ్డిగూడెం,కాలనీ శ్రీరామగిరి,చింతరేవుపల్లి,గుండుగూడెం,పత్తిపాక,రామవరం,తదితర గ్రామా ల రహదారుల పైకి వరద రావడంతో రహదారులు దిగ్బం ధం కావడంతో వ్యవసాయ కూలీలకు పనులులేక తినడా నికి తిండిలేక,నానా ఇబ్బందులు పడుతున్నారని,ఆవేదన వ్యక్తం చేశారు.ప్రభుత్వ అధికారులు స్పందించక పోవడం విడ్డూరంగా ఉందని ఆరోపించారు.వరద బాధితులను పట్టించుకోవడంలో ప్రభుత్వం వైఫల్యం కనపడుతుందని వై..సి.పి.మండల అధ్యక్షులు మాదిరెడ్డి సత్తిబాబబు, రాష్ట్ర నాయకులు మాచర్ల గంగయ్య,పాడేరు జిల్లా అధికార ప్రతినిధి చిక్కాల బాలకృష్ణ,ఆరోపించారు. ప్రస్తుతం గోదావరి సుమారు 50 అడుగులకు చేరువలో మూడవ ప్రమాద హెచ్చరిక కు దగ్గరలో ఉన్నదని ఇంత జరుగుతున్న కూటమి ప్రభుత్వం వరద బాధితులను పట్టించుకోవడం లేదని విమర్శించారు.ఇంత జరుగుతున్న కూటమి ప్రభుత్వానికి వరదబాధితులపై జాలీ,దయ, కరుణ,కలగకపోవడంపై అసహనం వ్యక్తం చేశారు.గత ప్రభుత్వ హయాంలో 45 అడుగుల మేరకు వరదలు వచ్చినప్పుడు మండలంలోని వరద బాధితులను ఆదుకున్న సందర్భాన్ని గుర్తు చేశారు.గత ప్రభుత్వ హయాంలో సాధ్యమైనప్పుడు ఈ కూటమి ప్రభుత్వంలో వరదబాధితులను ఎందుకు ఆదుకోలేకపోతున్నారో చెప్పాలని డిమాండ్ చేశారు.వారం రోజుల క్రితం వచ్చిన వరదలకు మండలంలో కొన్నిచోట్ల మాత్రమే నిత్యవసర సరుకులు ఇచ్చారని అవి కూడా అరకొర ఇచ్చారని ఆరో పించారు.గోదావరి పట్టిన వాళ్లకే నిత్యవసర సరుకులు ఇస్తామని చెప్పడం ఎంతవరకు సమంజసం ఆత్మపరిశీల న చేసుకోవాలని హితవు పలికారు.గత ప్రభుత్వ హయాం లో వరదలు వచ్చినప్పుడు కార్డుతో సంబంధం లేకుండా పెళ్లి అయిన వారికి కార్డు లేకుండా కుటుంబంగా పరిగ ణించి నిత్యవసర సరుకులు ఆర్థిక సహాయాన్ని అందించి న ఘనత ప్రస్తుత ఉమ్మడి తూర్పుగోదావరి ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే,ప్రభుత్వానిదని వారన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్.సి,సెల్ రాష్ట్ర నాయకులు మాచర్ల గంగయ్య,ఆర్టిఐ విభాగం జిల్లా అధ్యక్షుడు బొడ్డు సత్యనారాయణ, రాజుపేట ఉప సర్పంచ్ ముంజుపు రాము,,మండల నాయకులు వడ్డాణపు రాజారావు,మోడెం నరేష్,ఎస్సీ సెల్ నాయకులు చీమల కాంతారావు వై.సి.పి.కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.